


# విజయభాను

హైదరాబాద్, మంగళవారం 08-08-2017 VIJAYABHANU DAILY HYDERABAD EDITION సంపుటి : 36 సంచిక : 327 పేజీలు : 8 వెల : 1 రూపాయి

### జీఎస్టీ తీరుపై తగ్గేదిలేదు
### కేంద్రం స్పందించకుంటే
# న్యాయ పోరాటమే


- ప్రాజెక్టులపై 12% పన్నును తగ్గించేదాకా రాజీలేని పోరాటం
- బడ్జెట్ కేటాయింపులయ్యాక పన్ను విధింపు అన్యాయం
- అంచనాల సవరణ సాధ్యం కాదు
- పాత పనులకు జీఎస్టీ వద్దే వద్దు
- జీఎస్టీ నష్టాల మీద ప్రధానికి లేఖ రాస్తా
- స్పందించకుంటే న్యాయపోరాటం తప్పదు

హైదరాబాద్ : ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలైన ప్రాజెక్టులు, ఇతర నిర్మాణ పనులపై విధించిన 12శాతం జీఎస్టీని తగ్గించే వరకు రాజీలేని పోరాటం చేస్తామని ముఖ్యమంత్రి కే.చంద్రశేఖర్‌రావు మరోసారి స్పష్టం చేశారు. కేంద్రం స్పందించకుంటే న్యాయపోరాటం తప్పదని తేల్చిచెప్పారు. జూన్ 30నాటికే ప్రారంభమైన ప్రాజెక్టు పనులమీద జూలై 1 నుంచి అమలులోకి వచ్చిన జీఎస్టీని వర్తింపజేయడం ఎంతవరకు న్యాయమని ప్రశ్నించారు. గతంలో అమలులో ఉన్న 5శాతం వ్యాట్‌ను పరిగణనలోకి తీసుకుని బడ్జెట్ కేటాయింపులు జరిగినందున.. ఇప్పటికిప్పుడు అంచనాలను సవరించడం కుదురదని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. జీఎస్టీ వల్ల జరిగే నష్టంమీద పూర్తి వివరాలతో ప్రధానికి లేఖ రాస్తానని, సానుకూల స్పందన రాకపోతే న్యాయపోరాటం చేస్తామని ప్రకటించారు. నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులపై విధిస్తున్న 12శాతం జీఎస్టీని గతంలో మాదిరిగా 5శాతానికి తగ్గించాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీకి లేఖ రాయాలని ముఖ్యమంత్రి నిర?యించిన విషయం తెలిసిందే. ఈనేపథ్యంలో జీఎస్టీ కారణంగా ఏయే ప్రాజెక్టులపై ఎంత పన్ను పడుతుంది? వ్యయ భారం ఎంత పెరుగుతుంది..? రాష్ట్ర ఖజానాకు ఎంత నష్టం.. దానిని ఎలా భరించాలి? అనే అంశాలమీద ప్రభుత్వ ఉన్నతాధికారులతో సీఎం ఆదివారం ప్రగతిభవన్‌లో సుదీర్ఘంగా సమీక్షించారు. గతంలో అమలులో ఉన్న వ్యాట్ స్థానంలో ప్రస్తుత జీఎస్టీ వల్ల వచ్చే తేడామీద ముఖ్యమంత్రి లోతైన చర్చ జరిపారు.

ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్పీ సింగ్, ప్రభుత్వ సలహాదారు జీఆర్ రెడ్డి, సీనియర్ ఐఏఎస్ అధికారులు సోమేశ్‌కుమార్, డీ ప్రభాకర్‌రావు, ఎస్కే జోషి, శివశంకర్, శాంతికుమారి, సందీప్‌సుల్తానియా, అనిల్‌కుమార్, దానకిశోర్, జనార్దన్‌రెడ్డి, శ్రీదేవితోపాటు నీటిపారుదల శాఖకు చెందిన ఇంజినీరింగ్ అధికారులు పాల్గొన్నారు. ఆయా శాఖల అధికారులు జీఎస్టీ భారం మీద ప్రాథమిక అంచనాలను సీఎం ముందుంచారు. వాస్తవానికి ఆదివారమే ప్రధానికి లేఖ రాయాలని ముఖ్యమంత్రి భావించినా.. కచ్చితమైన లెక్కల కోసం వాయిదా వేశారు. మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, నీటి పారుదల ప్రాజెక్టులు, డబుల్ బెడ్రూం నిర్మాణాలు, విద్యుత్ ప్రాజెక్టులు, రహదారుల నిర్మాణం తదితర అంశాల్లో కచ్చితమైన గణాంకాలను పొందుపరిచి లేఖ పంపాలని సీఎం నిర?యించారు. దీనిపై సోమవారం వివిధ శాఖల అధికారులు మరోసారి సమావేశమై గణాంకాలకు తుదిరూప తరువాయి 2లో



## ప్రేమతో చెప్పండి.. పిల్లలు వింటారు



నారాయణగూడ: పిల్లలకు ఏదైన ప్రేమతో చెబితేనే శ్రద్ధగా వింటారు.. చెప్పింది చేస్తారు.. బాగా చదువుతారని తమిళనాడు పూర్వ గవర్నర్ డా.కొణిజేటి రోశయ్య నవతరం తల్లిదండ్రులకు సూచించారు. హైఆక్టేన్ ఆధ్వర్యంలో యువతరాన్ని ప్రోత్సహించాలనే సత్సంకల్పంతో పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలోని ఎన్టీఆర్ కళామందిరంలో సంగీతోత్సవం తరువాయి 2లో

## వైద్యో నారాయణో హరిః

- వైద్యరంగ అభివృద్ధికి కృషి చేయాలి
- నేనిప్పుడు బిజెపి మనిషిని కాను..
- ఉరాష్ట్రపతి పదవికి వన్నె తెస్తా
- శ్రీవారి సన్నిధిలో ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు

తిరుపతి: దేశంలో వైద్యరంగ అభివృద్ధికి ప్రభుత్వాలు మరింత కృషి చేయాల్సిన అవసరం ఉందని ఉపరాష్ట్రపతిగా ఎన్నికైన వెంకయ్య నాయుడు అన్నారు. తిరుపతిలోని పద్మావతీ మహిళా వైద్య కళాశాల ప్రాంగణంలో రూ.16.5కోట్ల వ్యయంతో నిర్మించిన వసతిగృహ సముదాయాన్ని, రూ.37కోట్లతో నిర్మించిన ప్రసూతి ఆస్పత్రిభవనాన్ని ఈరోజు ఆయన ప్రారంభించారు. అనంతరం శ్రీవెంకటేశ్వర ప్రభుత్వ వైద్యశాల తరువాయి 2లో



## పన్నీర్ మళ్లీ సీఎం అవుతారు!



చెన్నై: మాజీ ముఖ్యమంత్రి పన్నీర్ సెల్వం మళ్లీ తమిళ నాడు సీఎం అవుతారని మాజీ మంత్రి పాండ్యరాజన్ అన్నారు. అన్నాడీఎంకే పురచ్చి తలైవి అమ్మ వర్గం నేత పన్నీర్ సెల్వం నేతృత్వంలో అన్నాడీఎంకేలోని అన్ని వర్గాలు మళ్లీ ఏక మవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో డెంగీ జ్వరతీవ్రతను నియంత్రించ డంలో ప్రభుత్వం విఫలమైదని ఆరోపిస్తూ అన్నాడీఎంకే (పురచ్చి తలైవి అమ్మ) వర్గం నేతృ త్వంలో ఆగస్టు 10న నిరసనకు పిలుపునిచ్చారు. తరువాయి 2లో

## నేరస్థులకు శిక్ష పడాల్సిందే



దిల్లీ: హరియాణాలో భాజపా రాష్ట్ర అధ్యక్షుడు సుభాష్ బరాల కుమారుడు వికాస్ ఓ యువతిని వేధించిన ఘటనపై కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు రాహుల్‌గాంధీ తీవ్రంగా స్పందించారు. రాష్ట్రప్రభుత్వం నేరస్థులను కచ్చితంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా భాజపా ప్రభుత్వంపై విమర్శలు చేశారు. చండీగఢ్‌లో యువతిపై వేధింపులు, అపహరణ యత్నాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాను. రాష్ట్రంలోని భాజపా ప్రభుత్వం తరువాయి 2లో

### డ్రగ్స్ నివారణకు
## ఉద్యమించాలి

- మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా సైక్లింగ్
- పాల్గొన్న పలు రంగాల ప్రముఖులు
- ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థులు



హబ్సిగూడ: డ్రగ్స్ వినియోగం విషసంస్కృతి అని, మత్తు పదార్థాలను నివారించేందుకు సామాజిక ఉద్యమం చేయాలని పలువురు అతిథులు పేర్కొన్నారు. నాచారంలోని డిల్లీ పబ్లిక్ స్కూల్లో మాదక ద్రవ్యాలకు వ్యతిరేఖంగా సైక్లింగ్-10కేఎంను నిర్వహించారు.. కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా ఉప్పల్ ఎమ్మెల్యే ఎన్వీఎస్సెస్ ప్రభాకర్, క్రికెటర్ అంబటి రాయుడు, జబర్దస్త్ ఫేం రచ్చ రవి, తెలంగాణ స్పోర్ట్స్ అథారిటి ఛైర్మెన్ వెంకటేశ్వర్‌రావు, ఏసీపీ గోనే సందీప్, విద్యాసంస్థల చె%ర్మెన్ కొమరయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ... డ్రగ్స్ మహమ్మారిని తరిమికొట్టేందుకు సమష్టిగా పోరాటం చేయాలని వారు పిలుపునిచ్చారు. అనంతరం జరిగిన సైక్లిం ర్యాలీలో సుమారు 2500 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

## ముగిసిన అమర్‌నాథ్ యాత్ర

శ్రీనగర్: 40 రోజులపాటు వైభవంగా సాగిన అమరనాథ్ యాత్ర సోమవారంతో ముగిసింది. ఈ ఏడాది మొత్తం 2.60లక్షల మంది భక్తులు పరమ శివుడ్ని దర్శించుకున్నారు. జూన్ 29న జమ్ముకశ్మీర్‌లో రెండు మార్గాల ద్వారా ప్రారంభమైన అమర్‌నాథ్ యాత్ర రాఖీ పౌర్ణమితో సమాప్తమైంది. శివుని పవిత్రగాధ, చారీముబారక్‌ను అమర్‌నాథ్‌కు తీసుకెళ్లి ప్రత్యేక పూజలు చేయడంతో ఈ యాత్ర ముగిసింది.

ఈ ఏడాది అమర్‌నాథ్ యాత్రలో అపశృతి చోటుచేసుకుంది. జులై 10న అమర్‌నాథ్ యాత్రికులపై ముష్కరులు జరిపిన కాల్పుల్లో ఎనిమిది మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ దాడుల నేపథ్యంలో అమర్‌నాథ్ యాత్రికులకు మరింత భద్రతను పెంచిన విషయం తెలిసిందే.






## టేకిట్ ఈజీ



పాదయాత్రల తాకిడి
ఉండేలాఉంది...
వాగ్దానాలు కురిపిస్తారు..
నాయకులతో కాస్త జాగ్రత్త !!

## ఉపాధి కల్పించే స్థాయికి యువత ఎదగాలి



రవీంద్రభారతి: ఉద్యోగాల కోసం ఎదురుచూడకుండా.. స్వయం కృషితో పది మందికి ఉపాధి కల్పించే స్థాయికి యువతరం ఎదగాలని కేంద్ర మంత్రి బండారు దత్తాత్రేయ ఆకాంక్షించారు. ఐ-ఫోకస్ మిషన్ స్నేహితుల దినోత్సవం సందర్భంగా రవీంద్రభారతి ప్రధాన మందిరంలో మైత్రీ వారధి పేరుతో అంకుర ఉత్సవం (స్టార్టప్ ఫెస్ట్) నిర్వహించింది. ఈ సందర్భంగా సమాజానికి చేయూత ఇస్తూ, ఆదర్శమైన జీవన శైలి కొనసాగిస్తున్న ప్రముఖులను సత్కరించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన బండారు దత్తాత్రేయ మన కోసం చిహ్నం(లోగో)ను ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ.. ఐ-ఫోకస్ యువతకు దిశానిర్దేశం చేయడం గొప్పగా ఉందన్నారు. ప్రధాని మోదీ సైతం దేశంలో మార్పునకు తనదైన శైలిలో ప్రయత్నం మొదలుపెట్టారని తెలిపారు. డిగ్రీలే కాదూ.. తరువాయి 2లో

## రాజకీయాల్లోకి
# యువత రావాలి

శ్రీరామనగర్ : క్రియాశీల రాజకీయాల్లో పాల్గొనేందుకు యువత ముందుకురావాలని కనకగిరి శాసనసభ్యుడు శివరాజ్ తంగడగి సూచించారు. శ్రీరామనగర్ వ్యవసాయ ఉపమార్కెట్ ప్రాంగణ ఆవరణలో జరిగిన విధానసభ క్షేత్ర యువజన కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. యువత విరివిగా రాజకీయాల్లో పాల్గొని నిస్వార్ధసేవలు అందించాలని కోరారు. యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు శరణ బసవరాజరెడ్డి మాట్లాడుతూ కనకగిరి క్షేత్రంలో పార్టీ బలంగా ఉంది. అన్ని గ్రామాల్లో అభివృద్ధి పనులు జరిగాయి. రాష్ట్రప్రభుత్వం చేపడు తున్న ప్రజా సంక్షేమ పథకాలను యువకార్యకర్తలు ఇంటింటికీ తీసుకెళ్లాలి. వచ్చే ఎన్నికల్లో జిల్లాలోని అయిదు స్థానాలను హస్తగతం చేసుకోవాలన్నారు. ఢణాపుర, నరసాపుర, సకేరి తదితర గ్రామాలకు చెందిన దాదాపు 150మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. జడ్పీ ఉపాధ్యక్షురాలు లక్ష్మమ్మ, సభ్యులు చెన్నుపాటి విజయలక్ష్మి, అమరేష్ గోనాళ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రెడ్డిశ్రీనివాస్, టీపీ అధ్యక్షుడు బసవంతగౌడ పాటిల్, ఉపాధ్యక్షుడు గవిసిద్దప్ప, సభ్యుడు మహ్మద్‌రఫీ, వివిధ విభాగాల పథాధికారులు, యువజన కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## హిందూ సంస్కృతి
# సంప్రదాయాలను కాపాడాలి

కటక్ : నగరంలో వినాయకుని పూజల నుంచి ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి. నగర ప్రజలు ఉత్సవాలు శాంతియుతంగా జరుపుకోవడంతో పాటు హిందూ సంస్కృతి, సంప్రదాయాలను ఉత్సవాల్లో పాటించాలని విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మలయ్‌కుమార్ మహంతి పిలుపునిచ్చారు. బాబా విద్యాసాగర్ హాల్‌లో విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన ప్రసంగించారు. కార్యక్రమంలో నగరంలో ఉన్న 155 పూజా కమిటీల కార్యకర్తలు, కటక్ మహానగర్ శాంతి కమిటీ కార్యకర్తలు పాల్గొన్నారు. విశ్వహిందూ పరిషత్ కటక్ నగర శాఖ అధ్యక్షుడు భగవత్ సాహు ప్రసంగిస్తూ హిందూ సంస్కృతి, సంప్రదాయాల ప్రాధాన్యతపై వివరించారు. హిందువులు జరిపే ఉత్సవాలు ప్రజల్లో సహోదరభావాన్ని పెంపొందిస్తున్నాయని అన్నారు. ప్రాశ్చాత్య సంస్కృతికి బానిసలుగా మారుతున్న యువతను హిందుత్వం వైపు మళ్లించాలని కోరారు. కార్యక్రమానికి హాజరైన పూజా కమిటీల పెద్దలను పరిషత్ కార్యకర్తలు సత్కరించారు.

## సమష్టిగా సాగితే సమస్యల పరిష్కారం

పర్లాఖెముండి : సమష్టిగా ఉంటే సమస్యల పరిష్కారంతో పాటు గుణాత్మకవిద్యను బోధించగలమని ప్రాథమిక ఉపాధ్యాయుల సంఘం కార్యదర్శి దేవరాజ్‌పాండే జెన్నా అన్నారు. రాజవీధిలోని విశ్వనాథమండపంలో సంఘం నిర్వహించిన సభలో పలు ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. కార్యక్రమంలో జెన్నా మాట్లాడుతూ అన్ని సంఘాలను మిళితంచేసి మహా సంఘం ఏర్పాటు చేసుకుందామని సూచించారు. బీఈడీ, శిక్షా సహాయకులు, గణశిక్షకులు, జడ్పీ ఉపాధ్యాయ సంఘాలన్నీ ఏకంకావాలన్నారు. ముంగించవికుమార్ అధ్యక్షతన జరి గిన సభలో రాజేంద్రకుమార్ సింగ్, అమూల్యరథ్, సంతోష్ కుమార్ పండా, మనోజ్‌కుమార్ గంతాయత్, కె.ఈశ్వరరావు, సుమంత చింతాడ తదితరులు ప్రసంగించారు.

## వెంకయ్యానాయుడు తెలుగుజాతికే గర్వకారణం

కటక్ : దేశ ఉపరాష్ట్రపతిగా ఎన్నికైన వెంకయ్యానాయుడు తెలుగువారికే గర్వకారణమని ఐక్యత స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు జి.కైలాష్‌రావు అన్నారు. తెలుగువారు విజయోత్సవాలు జరుపుకున్నారు. కార్పొరేటర్ ఎ.శ్రీదేవి, ఐక్యత ఛైర్మెన్ సీహెచ్.యర్రయ్య, ఎమ్.ఎన్.రావు, జి.సూర్యారావు, ఐ.సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

# విద్యాబుద్ధులతోనే ఉపాధి గద్దెలు

## మంత్రి ప్రియాంక్ ఖర్గే పిలుపు

బెంగళూరు : చక్కని ఉపాధి మార్గాలు దక్కాలంటే విద్యార్థులు కష్టపడి, శ్రద్ధతో చదువుకోవాలని శాస్త్ర సాంకేతిక- జీవసాంకేతిక శాఖ మంత్రి ప్రియాంక్ ఖర్గే సూచించారు. రాజస్థాన్ యువజన సంఘం బెంగ ళూరులో ఏర్పాటు చేసిన పుస్తక భాండాగారం (బుక్ బ్యాంకు) కార్యక్రమాన్ని ఆయన ప్రారం భించి ప్రసంగించారు. ఉత్తమ ఆరోగ్యవంతమైన సమాజనిర్మాణానికి విద్య అత్యంత ప్రధానాంశమని వివరించారు. చదువును ప్రోత్సహించాలని, అవసరమైన వారికి ఈ రంగంలో సహాయం చేయాలని సూచించారు. విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేసే కార్య క్రమాన్ని సంఘం ప్రారంభించడం సంతోష కరమన్నారు. రాజస్థానీయులు దేశంలోని అనేక ప్రాంతాల్లో వ్యాపారం చేస్తున్నారని, వారే పేదల చదువుకు ప్రోత్సహిస్తున్నారని తెలిపారు. సంఘం అధ్యక్షుడు ప్రసన్న పారేక్, బెంగళూరు విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డాక్టర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు. అయిదు వేల మంది విద్యార్థులకు ఉపకార వేతనాలు, రాత పుస్తకాలు, ల్యాప్‌టాప్‌లను అందిస్తామని ప్రసన్న పారేక్ తెలిపారు.

# సెప్టెంబరు 6న రాష్ట్రానికి అమిత్ షా



భువనేశ్వర్ : సెప్టెంబరు 6 నుంచి 8 వరకు మూడు రోజుల సందర్శనకు భాజపా జాతీయ అధ్యక్షుడు అమిత్ షా రాష్ట్రానికి రానున్నారని భాజపా జాతీయ నేత, ఒడిశా బాధ్యతలో ఉన్న అరుణ్‌సింగ్ తెలిపారు. భువనేశ్వర్ భాజపా కార్యాలయంలో జరిగిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మూడు రోజుల సందర్శనకు రానున్న అమిత్ షా రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో జరగనున్న 26 కార్యక్రమాల్లో పాల్గొంటారన్నారు. అమిత్ షా సందర్శనతో రాష్ట్రంలో భాజపా మరింత శక్తిమంతంగా మారు తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కాగా ఈ నెల 10 నుంచి 14 వరకు రాష్ట్రంలో తిరంగా యాత్ర చేపడతామని పేర్కొన్నారు. 16 నుంచి 30 వరకు వివిధ ప్రాంతాల్లో సమావేశాలు నిర్వహిస్తామన్నారు.

## ఇక ఇసుక తరలింపులో
# అక్రమాలకు అడ్డుకట్ట

### లారీల పత్రాల తనిఖీకి అధికారుల చర్యలు

విల్లివాక్కం : నకిలీ నెంబర్లతో తిరుగుతున్న ఇసుక లారీలకు అడ్డుకట్ట వేసేందుకు అధికారులు చర్యలు చేపడుతున్నారు. ఇసుక అక్రమ రవాణాను అడ్డుకొనేందుకు సోమవారం నుంచి ఈ నెల 11వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీవోలు ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేయనున్నారు. లారీల దస్త్రాల పరిశీలన తదితరాలను నిర్వహించడానికి చర్యలు తీసుకున్నారు. క్వారీలలో ఇసుక తోడుకోడానికి ప్రభుత్వం ఆన్‌లైన్ సేవలను అందుబాటులోకి తెచ్చింది. తద్వారా లారీ యజమానులు వెబ్‌సైట్‌లో పేరు నమోదు చేసుకుని సూచించిన రోజు ఇసుక తీసుకెళున్నారు. ఆ సమయంలో లారీల నమోదు నెంబర్లలో అవకతవకలు జరుగుతున్నాయని, నకిలీ నమోదు నెంబర్లతో కొందరు ఇసుకను తీసుకెళ్తున్నారని తమిళనాడు లారీ యజమానుల సమ్మేళన నిర్వాహకులు ఆరోపిస్తున్నారు. దీన్ని అడ్డుకోడానికి అధికారులు చర్యలు తీసుకున్నారు. ఆ ప్రకారం ఈ నెల 7 నుంచి 11 వ తేదీ వరకు ప్రతి జిల్లాలో ఉదయం 10 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు ఆర్టీవోలు ఇసుక లారీల దస్త్రాలను పరిశీలించడానికి ప్రత్యేక శిబిరాలు నిర్వహించనున్నారు. ఇకపై ఈ లారీలకు మాత్రమే ఆన్‌లైన్‌లో ఇసుక నమోదు కోసం అవకాశం కల్పిస్తారు. తమిళనాడు లారీ యజమానుల సమ్మేళనం రాష్ట్ర కార్యదర్శి మురుగన్ మాట్లాడుతూ.. ప్రభుత్వం తీసుకున్న చర్యలను స్వాగతిస్తున్నామని తెలిపారు. ఈ మేరకు లారీ యజమానులకు సంక్షిప్త సందేశం ద్వారా సమాచారం చేరవేశామని చెప్పారు. తద్వారా నకిలీ రిజిస్ట్రేషను నెంబర్ల ద్వారా ఇసుక అక్రమ రవాణా అడ్డుకోవచ్చని పేర్కొన్నారు.

## విద్యార్థులకు రాత పుస్తకాల పంపిణీ

కంప్లి : స్థానిక ప్రభుత్వ మెట్రిక్‌పూర్వ బాలికల వసతి నిలయంలో కాంగ్రెస్ నాయకులు విద్యార్థినులకు రాత పుస్తకాలు, లేఖన సామగ్రి అందజేశారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సి.ఆర్.హనుమంత మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు జి.పరమేశ్వర్ పుట్టిన రోజును పురస్కరించుకుని బాలికలకు వీటిని పంపిణీ చేస్తున్నామన్నారు. యువజన కాంగ్రెస్ క్షేత్ర అధ్యక్షుడు కె.తిమ్మప్ప, హబీబ్ రహమాన్, ఎ.రేణుకప్ప, బి.వెంకటేష్, అబ్దుల్ వాహిద్, ఎం.గోపాల్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయాలకు అతీతంగా వెంకయ్యకు సత్కారం

బెంగళూరు :ఉప రాష్ట్రపతిగా ఎన్నికైన తర్వాత తొలి సారిగా కర్ణాటకకు విచ్చేసిన ఎం.వెంకయ్యనాయుడికి రాష్ట్ర ప్రజలు ఆత్మీయంగా స్వాగతం పలికారు. 1998 నుంచి దాదాపు 18 ఏళ్ల పాటు రాష్ట్రం నుంచి రాజ్యసభ సభ్యుడిగా సేవలందించిన ఆయన తాజాగా ఉప రాష్ట్రపతిగా ఎన్నికవటం పట్ల రాజకీయ, విద్య, న్యాయ, వైద్య రంగాలకు చెందిన ప్రముఖులు సత్కరించారు. దేవనహళ్లిలోని అంతర్జాతీయ విమానాశ్రయంలో అడుగుపెట్టిన వెంకయ్యానాయుడు ప్రైవేటు వాహనంలో ఎక్కకుండానే కాలినడకన బయటకు వచ్చారు. ఎం.పి. పి.సి.మోహన్, భాజపా నేత కట్టా సుబ్రహ్మణ్యం నాయుడు స్వాగతం పలికారు. కన్నడిగులు అందించిన ప్రోత్సాహంతో జాతీయ నాయకుడిగా రాణించానని వెంకయ్య ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. రెండు దశాబ్దాలపాటు రాజ్యసభ సభ్యుడిగా, కేంద్ర మంత్రిగా రాష్ట్రంలోనే కాకుండా దేశంలోని అన్ని మారుమూల గ్రామాల అభివృద్ధికి కృషి చేసినట్లు చెప్పారు. 3.30 గంటల సమయంలో ఆయన ప్యాలెస్ మైదానానికి చేరుకుని సత్కారం అందుకున్నారు. ఎంపీగా కర్ణాటక సర్వతో ముఖాభివృద్ధికి తోడ్పడిన వెంకయ్యానాయుడు ప్రస్తుతం ఉపరాష్ట్రపతిగా ఎన్నిక కావడం కన్నడిగులు చేసుకున్న అదృష్టమని కేంద్ర రసాయన, ఎరువుల శాఖ మంత్రి అనంతకుమార్ సత్కార వేదికపై అన్నారు. నాజూకు నగరాలతో పాటు స్వచ్ఛభారత్, ప్రధాన మంత్రి సడక్ యోజనలు ప్రజాదరణ పొందటంలో వెంకయ్య నాయుడి పాత్ర అపారమని గుర్తుకు చేసుకున్నారు. ఇంత వరకు రాష్ట్ర ప్రతినిధిగా ఉన్న ఆయన- దేశానికి రెండో పౌరుడిగా బాధ్యతలు చేపట్టడం రాష్ట్ర ప్రజలకు రెట్టింపు ఉత్సాహాన్నిచ్చిందన్నారు.

భాజపా రాష్ట్ర అధ్యక్షుడు యడ్యూరప్ప మాట్లాడుతూ గతంలో కర్ణాటకలో భాజపా అధికారం చేపట్టడంలో వెంకయ్య నాయుడు చేసిన కృషిని ఆయన గుర్తు చేసుకున్నారు. భాజపా రాష్ట్ర వ్యవహారాల బాధ్యుడు మురళీధర రావ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలతో వెంకయ్యానాయుడికి ఉన్న అనుబంధం మరింత పెరిగిందన్నారు. కార్యక్రమంలో పీఈఎస్ విద్యా సంస్థల అధ్యక్షుడు డాక్టర్ ఎం.ఆర్.దొరెస్వామి, వెంకయ్యానాయుడు అభినందన సమితి అధ్యక్షుడు, సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి ఎం.ఎన్.వెంక టాచలయ్య పాల్గొన్నారు.

# రమేష్‌గౌడ సాటిలేని మేటి నటుడు

బళ్లారి : రంగస్థల నటనలో రమేష్‌గౌడ పాటిల్ అయిదు దశాబ్దాలుగా సేవలందించి ఉత్తమ ప్రదర్శనతో సాటిలేని మేటినటుడిగా ఎదిగారని నాడోజ పురస్కార గ్రహీత డా.సుభద్రమ్మ మన్సూర్ పేర్కొన్నారు.



స్థానిక రాఘవ కళామందిరంలో ఏర్పాటుచేసిన అభినందన కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. యాభై ఏళ్ల నుంచి సాంఘిక, జానపద, పౌరాణిక, చారిత్రక నాటకాల్లో నటిస్తూ, నేటికీ ఎంతో ఉత్సాహంతో ఎంత దూరమైనా వచ్చి నాటకాల్లో ప్రదర్శిస్తారని నాటక కళాపిపాసి రమేష్ గౌడ అని కొనియాడారు.

రంగాయణ సంచాలకుడు మహేష్ పాటిల్ మాట్లాడుతూ ఇలాంటి కళాకారులు దొరకడమే అరుదని ప్రశంసించారు. ఉదయం నుంచి ఆయన నాటక ప్రదర్శనల చాయాచిత్రాల ప్రదర్శన, రమేష్‌గౌడ రంగ జీవితంపై పుస్తకం విడుదల, సాంస్కృతిక కార్యక్రమాలు, చర్చాగోష్టి, ఆయనపై వివిధ కళాకారులు, మిత్రుల అభిప్రాయల వీడియో చిత్ర ప్రదర్శన, నాటక రంగ జీవనంపై ఆయనతో సంవాదం, అనంతరం అభినందన కార్యక్రమం జరిగాయి. రమేష్‌గౌడ పాటిల్ అభినందన సమితి ఆధ్వర్యంలో వెండి కిరీటంతో ఆయనను ఘనంగా సత్కరించారు. అనేక సంస్థలు, సంఘాలు, మిత్రులు అభినందనలతో ముంచెత్తారు. ఈ కార్యక్రమంలో రాఘవ స్మారక సంఘం గౌరవ అధ్యక్షుడు చన్నప్ప, అధ్యక్షుడు కోటేశ్వరరావు, బెళగల్లు వీరణ్ణ, చోరనూరు కొట్రప్ప, డా.నాగరత్నమ్మ, హంపయ్య, ఉడేద బసవరాజు, అభినందన సమితి అధ్యక్షుడు సిద్దనగౌడ, ప్రభుదేవ్ కప్పగల్, సిద్ధరామకల్మఠ, మంజునాథ్, కోగళిపంపణ్ణ, నాగరాజు, జయప్రకాష్‌గుప్త, పంపాపతి, ధనంజయ, రామచంద్ర, డా.డి.ఎల్ రమేష్‌గోపాల్, అభినందన సమితి సభ్యులు, ఆర్.ఎం.ఎ సభ్యులు, కళాకారులు, కళాభిమానులు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

## నేరస్థులకు శిక్ష పడాల్సిందే

నేరస్థులతో లాలూచీ పడకుండా.. వారికి కచ్చితంగా శిక్ష పడేలా చేయాలి అని రాహుల్ ట్వీట్ చేశారు.

యువతిని వేధించిన కేసులో హరియాణా భాజపా రాష్ట్ర అధ్యక్షుడు సుభాష్ బరాల కుమారుడు వికాస్ బరాలను పోలీసులు అరెస్టు చేసిన విషయం తెలిసిందే. ఘటనపై బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో విషయం వెలుగులోకి వచ్చింది. నేను చండీగఢ్ వెళ్లేందుకు నా వాహనంలో ప్రయాణిస్తుండగా కొందరు నన్ను వెంబడిస్తున్నారని అనుమానం వచ్చింది. వెనక్కి తిరిగి చూస్తే ఎస్‌యూవీ (హెచ్‌ఆర్23-జి- 1008) కారులో నన్ను వెంబడిస్తున్నారు. చాలా సార్లు నా వాహనానికి దగ్గరిగా వచ్చారు. నా వెనకే వస్తూ ఇబ్బందికి గురిచేశారు. ఓ చోట నా వాహనానికి ఎదురుగా వారి కారును నిలిపారు. అందులోంచి ఓ వ్యక్తి దిగి నా దగ్గరకి రాబోయాడు. నేను వెంటనే అక్కడి నుంచి తప్పించుకుని పోలీసులకు సమాచారం అందించాను అని బాధితురాలు ఫిర్యాదులో పేర్కొంది. దీంతో వికాస్, అతడి స్నేహితులపై పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేసి అదుపులోకి తీసుకున్నారు. కాగా.. వికాస్ ప్రస్తుతం బెయిల్‌పై విడుదలయ్యారు.

## పన్నీర్ మళ్లీ సీఎం అవుతారు!

భవిష్యత్తులో మరిన్ని ఆందోళనలు చేపట్టేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్టు ఆయన తెలిపారు. తిరుచ్చి విమానాశ్రయానికి పన్నీర్ వస్తున్న సమయంలో అక్కడ నిన్న ఓ వ్యక్తి కత్తితో పట్టుబడిన నేపథ్యంలో మాజీ మంత్రి పరంజ్యోతి, మరికొందరు నేతలు ఆయనకు భద్రతగా నిలిచారని తెలిపారు. కత్తితో పట్టుబడిన వ్యక్తిని అన్నాడీఎంకేకు చెందిన స్థానిక కార్యకర్తగా గుర్తించామని చెప్పారు.

## వైద్యో నారాయణో హరిః

ఆడిటోరియంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొని వైద్య విద్యార్థులకు ల్యాప్‌టాప్‌లు అందజేశారు. ఈ సందర్భంగా వెంకయ్యనాయుడు మాట్లాడుతూ.. అన్ని వృత్తుల కంటే వైద్య వృత్తి ఎంతో పవిత్రమైనదన్నారు. వ్యక్తులు ఆరోగ్యంగా ఉంటేనే.. దేశం ఆరోగ్యంగా ఉంటుందన్నారు. దేవుడికి ప్రముఖులు, పేదలు అన్న తేడా ఉండదని.. వైద్యులు కూడా అలాగే వ్యవహరించాలని సూచించారు.ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌వో) నియమాల మేరకు దేశంలో 10.5లక్షల మంది వైద్యులు అవసరం కాగా.. ప్రస్తుతం 6.5లక్షల మంది మాత్రమే ఉన్నారని వెంకయ్యనాయుడు తెలిపారు.

అందుకే ఇంతవాడినయ్యా

ఉపరాష్ట్రపతి పదవికి ఉన్న ఔన్నత్యాన్ని ఇనుమడింపజేసేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని ఆ పదవికి ఎన్నికైన ఎం.వెంకయ్యనాయుడు అన్నారు. శనివారంనాడు జరిగిన ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో మూడింట రెండు వంతుల మెజారిటీతో గెలుపొందిన వెంకయ్యనాయుడు సోమవారంనాడు శ్రీవారిని దర్శించుకున్నారు. వేంకటేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు జరిపారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ, పార్టీలకు అతీతంగా తనను గెలిపించిన పార్లమెంటు సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలుపుకొంటున్నానని అన్నారు. 'నేనిప్పుడు బీజేపీ మనిషిని కాదు. ఏ పార్టీకి చెందను. మంత్రి పదవికి, పార్టీకి రాజీనామా చేశాను. రెండు మూడు రోజుల్లో పార్లమెంటు సభ్యత్వానికి కూడా రాజీనామా చేస్తాను' అని ఆయన తెలిపారు. ఉపరాష్ట్రపతిగా ఎన్నిక కావడంతో ఇక నుంచి తాను స్వతంత్రుడనని, ఆ పదవికున్న ప్రతిష్టను మరింత ఇనుమడింపజేయడమే తన కర్తవ్యమని అన్నారు. రాజకీయాలతో సంబంధం లేకుండా వ్యక్తిగతంగానే తాను శ్రీవారిని దర్శించున్నానని, తన జీవితంలో ఇదొక నూతన అధ్యాయమని చెప్పారు. వ్యవసాయ కుటుంబం నుంచి వచ్చిన తాను ఈ స్థాయికి చేరుకోవడం ఆ వేంకటేశ్వరుని అనుగ్రహమేనని, ఇక్కడకు ఎప్పుడు వచ్చినా తాను ఎంతో స్ఫూర్తి పొందుతుంటానని చెప్పారు. ఈనెల 11న ఉపరాష్ట్రపతిగా వెంకయ్యనాయుడు ప్రమాణస్వీకారం చేయనున్నారు.

## జీఎస్టీ తీరుపై తగ్గేదిలేదు

మివ్వనున్నారు. పూర్తి వివరాలు అందగానే ప్రధానికి లేఖ రాయాలని సీఎం నిర?యించారు.

ఇది దేశవ్యాప్త సమస్య..

ఈ ఏడాది చేయాల్సిన పనులకు సంబంధించిన అంచనాలను బడ్జెట్‌లో పొందుపరిచాం. కొన్ని ప్రాజెక్టులను ఆర్థికసంస్థల రుణ సహకారంతో నిర్మిస్తున్నాం. వాటి ఒప్పందాలు కూడా జీఎస్టీ అమలులోకి రాకముందే జరిగాయి. ఇపుడు వీటన్నింటికీ జీఎస్టీ వర్తింపజేస్తే ప్రభుత్వానికి భారీ నష్టం కలుగుతుంది అని సీఎం వివరించారు. ఇది తెలంగాణకే కాకుండా దేశంలోని అన్ని రాష్ట్రాలకూ సమస్యేనని సీఎం విశ్లేషించారు.

ఎప్పుడో మొదలైన వాటికి ఇప్పుడు పన్నా?

ప్రజలకు ఉపయోగపడే నిర్మాణాలపై ఎక్కువ మొత్తంలో జీఎస్టీని విధించడం తగదని మొదటి నుంచీ కేంద్రానికి విజ్ఞప్తి చేస్తున్నాం. జీఎస్టీ కౌన్సిల్ సమావేశాల్లో బలంగా వాదిస్తున్నాం. శనివారం ఢిల్లీలో జరిగిన సమావేశంలో కూడా గట్టిగా వాదన వినిపించాం. మన రాష్ట్రం గట్టిగా వాదించడం వల్లనే 18శాతం వేసిన పన్నును 12శాతానికి తగ్గించారు. అయితే దీనితో సంత ృప్తి చెందడం లేదు. కాళేశ్వరం, పాలమూరు- రంగారెడ్డి, సీతారామ లాంటి ప్రాజెక్టులను ఏడాది, రెండేండ్ల కిందటే ప్రారంభించాం. మిషన్ భగీరథ రెండేండ్ల కిందటనే ప్రారంభమైంది. దీని మొదటి దశ పనులను స్వయంగా ప్రధానే ప్రారంభించారు. యాదాద్రి, భద్రాద్రి పవర్ ప్లాంట్లు కూడా ఎప్పుడో మొదలయ్యాయి, డబుల్ బెడ్రూం ఇండ్లు మూడేండ్ల నుంచే జరుగుతున్నాయి. ఈ జీఎస్టీ జూలై 1 నుంచి వచ్చింది. మధ్యలో వచ్చిన జీఎస్టీని ఎప్పుడో ప్రారంభమైన పనులకు ఎలా వర్తింపజేస్తారు.. దీనిపై కేంద్ర ప్రభుత్వం పునరాలోచించాలి. సానుకూలంగా స్పందించాలి. జీఎస్టీ వల్ల మనకు జరిగే నష్టాన్ని సమగ్రమైన వివరాలతో ప్రధానికి లేఖ రాద్దాం. స్పందన ఎలా ఉంటుందో చూద్దాం. దాన్ని బట్టి కార్యాచరణ సిద్ధం చేద్దాం. కేంద్రం నుంచి సానుకూల స్పందన రాకుంటే న్యాయ పోరాటం చేయక తప్పదు అని సీఎం అన్నారు.

వర్క్స్ కాంట్రాక్ట్ అంటే ఏమిటి..

అభివ ృద్ధి కార్యక్రమాలైన ప్రాజెక్టుల వంటి పనుల నిమిత్తం ప్రభుత్వం వివిధ సంస్థలతో కుదుర్చుకునే ఒప్పందాలను వర్స్ కాంట్రాక్ట్ అని అంటారు. ప్రభుత్వ నిర్మాణాల పనులను కాంట్రాక్ట్ ఇచ్చినప్పుడు వారితో నిరీ?త ధరలో నిర్దిష్ట సమయంలో సదరు పనులు పూర్తి చేయాలని అగ్రిమెంట్ చేసుకుంటుంది. ఇలాంటి అగ్రిమెంట్ల మీద ఇంతవరకు రాష్ట్ర వాణిజ్యపన్నుల శాఖ 5శాతం వ్యాట్‌ను వసూలు చేస్తున్నది. ప్రభుత్వ సంస్థ లేదా ఏజెన్సీలు 5శాతం వ్యాట్‌ను కాంట్రాక్టర్‌కు కలిపి ఇచ్చేవారు. వ్యాట్ ద్వారా వసూలైన మొత్తం రాష్ట్ర ఖజానాకే చేరేది. అంటే ప్రభుత్వ సంస్థలు చెల్లించిన వ్యాట్ తిరిగి ప్రభుత్వానికే వచ్చేది. దీని వల్ల ఖజానాకు భారమయ్యేది కాదు. కానీ 5శాతం వ్యాట్ స్థానంలో 18శాతం జీఎస్టీ వచ్చింది. ఈ 18శాతంలో సగం కేంద్ర ఖజానాకు, మరో సగం రాష్ట్ర ఖజానాకు చేరుతుంది. ఉదాహరణకు మిషన్ కాకతీయ పనులకు రూ. 20వేల కోట్లు ఖర్చు చేస్తే గతంలో వ్యాట్ కింద రూ. వేయి కోట్లు పన్ను ఉండేది. ఇపుడు జీఎస్టీ 18శాతం కింద రూ. 3,600 కోట్లు అవుతుంది. ఇందులో సగం రాష్ట్రానికి వచ్చినా సరాసరి రూ.1800 కోట్ల నష్టం వాటిల్లుతుంది.

## ప్రేమతో చెప్పండి.. పిల్లలు వింటారు

నిర్వహించారు. అభినందన సభలో ముఖ్య అతిథి కొణిజేటి రోశయ్య మాట్లాడుతూ.. పిల్లలకు ఏ మాధ్యమంలో విద్యాబుద్ధులు చెప్పినా మనదైన భాష, సంస్కృతి, సంప్రదాయాలు, సాహిత్యం విశేషాలు తెలియజెప్పాలన్నారు. సంగీత గురువు గిరిజా శేషమాంబ మాట్లాడుతూ.. పిల్లలకు సంగీతం, నృత్యం వంటి అంశాల్లో శిక్షణ ఇవ్వాలనుకున్నప్పుడు ఆయా విషయాలను ముందుగా తల్లిదండ్రులు తెలుసుకోవాలని వివరించారు. సంగీత దర్శకులు, గాయకులు ప్రణయ్‌కుమార్, మురళీయన్‌లు కూడా మాట్లాడారు. గాయత్రి మ్యూజిక్ ఇనిస్టిట్యూట్(నేరెడ్‌మెట్) వ్యవస్థాపకులు నాగలత, రాంబాబులను అభినందించారు. నిర్వహకులు అనిల్‌కుమార్ మహేందర్, దేవిప్రసాద్, ప్రశాంత్ కులశ్రేష్ట, సాయితేజ అజ్మీరాలు కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

## ఉపాధి కల్పించే స్థాయికి యువత ఎదగాలి

వ్యక్తిత్వ వికాసం, వృత్తి నైపుణ్యం ముఖ్యమన్నారు. దిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి వేణుగోపాలచారి మాట్లాడుతూ.. తెలుగు మహాసభలకు ప్రపంచంలోని తెలుగు వారందరినీ ఆహ్వానిస్తున్నామని వెల్లడించారు. విశ్రాంత ఐఏఎస్ అధికారి పీవీఆర్‌కే.ప్రసాద్ అభినందనలు తెలిపారు. ప్రముఖ సినీ కవి జొన్నవిత్తుల రామలింగేశ్వరరావు తెలుగోళ్లం.. తెలుగోళ్లం.. పిడుగులతో చెడుగుడాడే పిల్లలం అనే పాటతో ఆకట్టుకున్నారు. ఐ-ఫోకస్ నిర్వాహకులు వాసుదేవశర్మ సభా సమన్వయం చేశారు. వేద పండితులు కుప్ప రామగోపాల అవధాని దంపతులకు లోకహిత పురస్కారం, ఈనాడు పాత్రికేయ పాఠశాల ప్రధానాచార్యులు ఎం.నాగేశ్వరరావు, విద్యావేత్త రమేశ్‌బాబుకు సుజనహిత పురస్కారం అందజేసి సత్కరించారు. వివిధ రంగాల్లో సేవలందిస్తూ, యువతకు స్ఫూర్తిగా నిలుస్తున్న సాయిబాబా, సుబ్రహ్మణ్యం, జగన్మోహన్‌రెడ్డి, కరుణాకర్‌రెడ్డి, యు.రామ్మోహన్ రావు, వై.సుబ్రహ్మణ్యం, విజయరామ్, యమున పాఠక్, షరీఫ్‌ను మైత్రి వారధి పురస్కారాలతో సన్మానించారు. అంతకుముందు సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

# ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టాలి

ఇచ్చోడ : మాదిగ, మాతంగ్ సమాజాన్ని కేంద్ర, రాష్ట్ర పాలకులు అశ్రద్ధ చేస్తున్నారని మహారాష్ట్ర కిన్వట్ నగర పాలక మాజీ ఛైర్మన్ కల్గోట్‌వార్ త్రిమూర్తి అన్నారు. ఆయన ఇచ్చోడలోని అంబేడ్కర్ చౌక్‌లో గత పది రోజులుగా ఎంఎస్‌ఎఫ్ ఆధ్వర్యంలో ఎస్సీవర్గీకరణ సాధనకు చేపట్టిన రిలే నిరాహార దీక్షలో పాల్గొని మాట్లాడారు. తక్షణమే మాదిగల చిరకాల కోరిక ఎస్సీవర్గీకరణ బిల్లును ప్రస్తుత పార్లమెంటు సమావేశాల్లో ప్రవేశపెట్టి ఆమోదింపజేయాలని కోరారు. ఇచ్చోడలోని బూడుగ జంగం నాయకులు ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌ఎఫ్ దీక్షకు మద్దతుగా పట్టణంలో దప్పులతో ర్యాలీ నిర్వహించారు.

కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి కామ్లె బాలాజీ, ఎంఎస్‌ఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఆరెల్లి మల్లేష్, మచ్చ అజయ్, బుడుగ జంఘం మండల అధ్యక్షుడు సిరిగిరి శ్రీనివాస్, ఈర్నాల పెంటన్న, కె.లక్ష్మణ్, కె.గంగన్న, జి.నగేష్, హన్మంతు, కె.భీమన్న, సిరిగిరి రాములు, ఈర్నాల సాయన్న, టేకుల గంగారం, ఎ.గంగారాం, భీముడు, జి.రవి పాల్గొన్నారు.

## హైదరాబాద్ ప్రాంతీయ వార్తలు

# పాత్రికేయులకు అండగా ప్రభుత్వం
## ఎంపీ పొంగులేటి



ఖమ్మం : పాత్రికేయులకు కేసీఆర్ ప్రభుత్వం అండగా ఉంటుందని, ఈ విషయంలో ఇప్పటికే చర్యలు చేపట్టినట్లు ఖమ్మం పార్లమెంటు సభ్యుడు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. గత రెండు రోజులుగా నగరంలోని భక్తరామదాసు కళాక్షేత్రంలో మీడియా అకాడమీ, టీయూ డబ్ల్యూజేల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పాత్రికేయుల శిక్షణ శిబిరం ముగింపు కార్యక్ర మంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎంపీ మాట్లాడుతూ జిల్లాలో అర్హులైన పాత్రికేయులకు వారు పనిచేసే పరిధిలోనే ఇళ్లు ఇచ్చేందుకు మంత్రి తుమ్మల, స్థానిక ఎమ్మెల్యేలతో కలిసి కృషిచేస్తామన్నారు. మీడియా అకాడమి ఛైర్మన్ అల్లం నారాయణ మాట్లాడుతూ రెండు రోజుల శిక్షణ శిబిరంలో పూర్తిస్థాయిలో పాత్రికేయులు హాజరు కావడంతో పాటు, శ్రద్ధగా వాటిని వినడం అభినంద నీయమన్నారు. ఇప్పటికే మూడు జిల్లాల్లో శిక్షణ పూర్తిచేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా నగరానికి ఓ మహిళా జర్నలిస్టు భర్త అనారో గ్యానికి గురైన విషయాన్ని సంఘం అధ్యక్షుడు ఆదినారాయణ, ఇస్మాయిల్‌లు సమావేశం దృష్టికి తేగా, స్పందించిన ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి, గాయత్రి గ్రూప్‌ఆఫ్ కంపెనీస్ అధినేత వద్దిరాజు రవిచంద్రలు రూ.50వేలు చొప్పున ఆర్థిక సాయం అందిస్తామని తెలిపారు. ఆపదలో ఉన్న జర్నలిస్టులకు ఎప్పుడూ అండగా ఉంటామన్నారు.

ఈ సందర్భంగా శిక్షణ పూర్తిచేసుకున్న పాత్రికేయులకు వారు ధ్రువీ కరణ పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో మీడియా అకాడమి రాష్ట్ర ప్రధానకార్యదర్శి రాజమౌళి, నాయకులు క్రాంతికిరణ్, నాగేందర్, సాగర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# రూ.పది నాణేలపై అపోహలు వద్దు

ఖమ్మం : రూ.10ల నాణేలపై ప్రజల్లో ఉన్న అపోహలు తొలగించటానికి స్టేట బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రచార కార్యక్రమాన్ని చేపట్టారు. ఖమ్మం నగరంలోని ప్రధాన కూడళ్లలో ప్రచార గోడపత్రికలను ఏర్పాటు చేశారు. ఇల్లెందు క్రాస్‌రోడ్డులోని రైతు బజారు, బుర్హాన్‌పురంలోని హోల్‌సేల్ కూరగాయల మార్కెట్, బస్టాండ్, కమాన్‌బజారు తదితర ప్రాంతాల్లో వీటిని ఏర్పాటు చేశారు. రూ.10ల నాణేలు చెల్లుబాటులో ఉన్నాయని, ఈవిషయంలో ప్రజలకు ఎలాంటి అపోహలు ఉండాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. పుకార్లు నమ్మి వీటిని తిరస్కరించటం ఆర్‌బీఐ చట్ట రీత్యా నేరమని బ్యాంకు అధికారులు తెలిపారు.

# మల్లన్న సన్నిధిలో వసతి గృహం నిర్మాణానికి భూమిపూజ

కొమురవెల్లి : కొమురవెల్లి మల్లికార్జునస్వామి ఆలయం వద్ద వసతి గృహం నిర్మాణానికి హైదరాబాద్ నాగారం ప్రాంతానికి చెందిన గడ్డం మహేశ్ యాదవ్ ముందుకు వచ్చారు. ఈ మేరకు టికెట్ బుకింగ్ కార్యాలయానికి సమీపంలో నిర్మాణానికి ఆదివారం ఆయన భూమిపూజ చేశారు. రెండు అంతస్థులతో నిర్మించే ఈ భవనానికి రూ.12 నుంచి రూ.15 లక్షల వరకు తాము ఖర్చు చేస్తామని దాత మహేశ్ తెలిపారు. వారి నానమ్మ, తాత చుక్కమ్మ, రాజయ్యల స్మారకార్థం నిర్మిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో సర్పంచి గీస బిక్షపతి, ఆలయ పర్యవేక్షకులు రావుల సుదర్శన్, మాజీ సర్పంచి పడిగన్నగారి మల్లేశం, పాలక మండలి సభ్యుడు ముత్యం నర్సింహులు, అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

# సాగు చేస్తున్న భూములకు పట్టాలివ్వాలి



ఇంద్రవెల్లి : ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని వివిధ మండలాల పరిధిలోని మారుమూల గిరిజన గ్రామాల్లో సాగు చేస్తున్న భూములకు పట్టాలు అందజేయాలని తుడుం దెబ్బ జిల్లా ఉపాధ్యక్షుడు మెస్రం శేఖర్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని ఆదివాసీ అమరవీరుల స్మారక స్థూపం వద్ద ప్రపంచ ఆదివాసీ దినోత్సవం గోడ పత్రికలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఈనెల 9న ఉట్నూర్‌లోని హెచ్‌కేజీఎన్ ఫంక్షన్ హాల్ లో ఆదివాసీ దినోత్సవాన్ని జరపుతున్నామని, ఈ దినోత్సవానికి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని 42 మండలాల్లోని ఆదివాసీ గిరిజనులు భారీ సంఖ్యలో హాజరై సభ, ర్యాలీని విజయవంతం చేయాలని కోరారు. ఎన్నో ఏళ్ల నుంచి ఆదివాసీ గిరిజనులు పోడు వ్యవసాయం చేస్తు జీవనం సాగిస్తున్న వారికి ప్రభుత్వం పట్టాలు ఇవ్వ కుండానే, హరితహారంలో మొక్కలు నాటే పేరుతో లాక్కుంటున్నారని ఆరోపించారు. ఐటీడీఏ పరిధిలోని కోటపల్లి, వేమనపల్లి, తిర్యాణి, కెరమెరి, జైపూర్ తదితర మండలాల్లో ఇప్పటి వరకు దాదాపుగా మూడు వేలకు పైగా ఎకరాలను లాక్కోవడం జరిగిందని గుర్తు చేశారు. ఆదివాసీ గిరిజనులు సాగు చేసే భూముల లో అటవీ శాఖ అధికారులు కందకాల ను తవ్వుతు గిరిజనుల పంట నష్టం చేస్తున్నారని విమర్శించారు. అమరవీరుల ఆశయ సాధన సమితి జిల్లా అధ్యక్షుడు పుర్క బాపురావు మాట్లాడుతూ.. భూమి, భుక్తి, విముక్తి కోసం ప్రాణాలు అర్పించి అమరులైన వారి ఆశయం నెరవేరాలంటే ఆదివాసీ గిరిజనులు సాగు చేసే భూముల పై పూర్తి స్థాయి హక్కులు కల్పించా లని అన్నారు. ఈ కార్యక్రమంలో గిన్నెర రాయిసెంటర్ సార్‌మెడి తుంరం జుగాధి రావు, ఎంపీటీసీ సభ్యుడు కనక హన్మంత్ రావు, తుడుం దెబ్బ జిల్లా నాయకుడు ఆత్రం తిరుపతి, తుడుం దెబ్బ నాయకులు మడావి బాధిరావు, కుడ్మేత గోద్రు, కోవ భీంరావు, ముకాడే విష్ణు, కొడప శ్రీరాం, కుమ్ర కేశవ్‌రావు, బాదు పటేల్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీలను విస్మరిస్తున్న ప్రభుత్వం

మరికల్ : బీసీలను రాష్ట్ర ప్రభుత్వం విస్మరిస్తోందని బీసీ కులాల ఐక్యవేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి రామాంజనేయులుగౌడ్ అన్నారు. మరికల్‌లో ఏర్పాటు చేసిన బీసీ నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. సామాజికంగా, ఆర్థికంగా, విద్యా, ఉద్యోగ అవకాశాలు లేక జిల్లాలో చాలా మంది వలసలు పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో బీసీలకు హామీలు ఇస్తూ మెనిఫెఘస్టోలో పెట్టి ప్రచారం చేసుకుని ఎన్నికల్లో గెలిచిన తర్వాత ఆ హామీలను విస్మరిస్తున్నారని ఆరోపించారు. వలస జిల్లాగా పేరున్న పాలమూరును సమగ్రంగా అభివృద్ధి చేసి బీసీ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు చూపాలని కోరారు. సంక్షోభంలో ఉన్న వ్యవసాయ రంగాన్ని ఆదుకొని అన్నదాతల ఆత్మహత్యల నుంచి కాపాడాలని కోరారు. సమావేశంలో జిల్లా కార్యదర్శి కృష్ణయ్య, మరికల్ మండల ప్రధాన కార్యదర్శి లింగంగౌడ్, శ్రీధర్, రామకృష్ణ, నర్సింహయాదవ్, ఆశప్ప పాల్గొన్నారు.

# మల్లన్న దర్శనానికి బారులుదీరిన భక్తులు

చేర్యాల : శ్రావణమాసం ప్రారంభం కావడంతో కొమురెల్లి మల్లికార్జున స్వామి దర్శనానికి భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. మరుసటిరోజు రాఖీ పౌర్ణమి కావడంతో వరసగా రెండు రోజులు విద్యాలయాలు, కార్యాలయాలకు సెలవులు కావడంతో ఆలయం భక్తులతో కిటకిటలాడింది. అంతేకాకుండా చంద్రగ్రహణం కారణంగా స్వామివారి దర్శనం నిలివేస్తున్నట్లు ఆలయ వర్గాలు ప్రకటించడంతోనూ అధిక సంఖ్యలో భక్తుల రాకకు మరో కారణమని ఆలయ వర్గాలు తెలిపాయి. ఆలయానికి వచ్చిన భక్తులు ఆవాసాల్లో స్వామివారికి నైవేద్యం సమర్పించ డానికి వండిన బోనాలను నెత్తిన పెట్టుకొని పూనకాలతో ఆలయానికి చేరుకొని మొక్కులు చెల్లించుకున్నారు. తర్వాత పట్నాలు వేసి, మొక్కులు తీర్చుకున్నారు. మల్లన్న దర్శనానికి క్యూలైన్లలో భక్తులు బారులుదీరారు. ఆలయ ముఖ మండపంలో, గంగరేణి చెట్టు వద్ద పట్నాలు వేసిన భక్తులు స్వామివారికి మొక్కులు తీర్చుకున్నారు. పవిత్రమైన శ్రావణమాసంలో స్వామివారికి ప్రత్యేక పూజలు చేయడానికి భక్తులు పోటీ పడ్డారు. ఈ సందర్భంగా నిత్యకల్యాణోత్సవంలో 10 కుటుంబాలు, స్వామివారి అభిషేకానికి 30 మంది రశీదులు తీసుకున్నారని, ఈ ఆదివారం సుమారు 5 వేలకు పైగా భక్తులు స్వామివారిని దర్శించుకోగా సుమారు రూ.2లక్షల ఆదాయం వచ్చినట్లు ఆలయ వర్గాలు తెలిపాయి.

# ప్రజల పక్షాన పోరాడేది కమ్యూనిస్టులు
## సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కురుమూర్తి

పాలమూరు : నిరంతరం ప్రజల పక్షాన ఉంటూ, వారి సమస్యలపై రాజీలేని పోరాటాలు, ఉద్యమాలు చేస్తున్నది కమ్యూనిస్టులేనని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కురుమూర్తి అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని సీఐటీయూ కార్యాల యంలో నిర్వహించిన రౌండ్‌టేబుల్ సమాళశంలో ఆయన మాట్లా డారు. వామపక్షాలు, కార్మిక సంఘాలు, ప్రతి పక్షాలు, పత్రికలపై సీఎం కేసీఆర్ ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని, ఇవి ప్రజాస్వామ్యానికి ప్రమాదాన్ని సూచిస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. వామపక్షాలపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని తెలిపారు. పుర కార్మిక, ఉద్యోగ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఖమర్ అలీ మాట్లాడుతూ.. సంవత్సరాల తరబడి పని చేస్తున్న ఒప్పంద, పొరుగు సేవల సిబ్బందికి ఉద్యోగ భద్రత లేకుండా పోయింద న్నారు. కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి మీసాల కుర్మ య్య, ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షుడు రాము, ప్రజానాట్యమండలి జిల్లా కన్వీనర్ రాములు, మెడికల్ రిప్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి అలీం, ఆవాజ్ జిల్లా కన్వీనర్ సయ్యద్ గౌస్, గాలెన్న పాల్గొన్నారు.

# ప్రజలకు చేసిందేమీ లేదు

నర్సాపూర్ : నర్సాపూర్‌లో కాంగ్రెస్ పార్టీ హయాంలో పట్టాలు ఇచ్చిన 1,370 మందికి రెండు పడక గదులు నిర్మాణాలు చేపట్టి ఇవ్వాలని మాజీమంత్రి, డీసీసీ అధ్యక్షురాలు సునీతారెడ్డి డిమాండ్ చేశారు. నర్సాపూర్‌లోని పార్టీ కార్యాలయంలో ఆమె విలేకరులతో మాట్లాడారు. పెద్ద ఎత్తున ధర్నా చేస్తే ఆర్డీవో వచ్చి అందరికీ ఇళ్లను కేటాయిస్తామని చెప్పినట్లు గుర్తుచేశారు. ఆ దిశగా చర్యలు చేపట్టకుండా కేవలం 500 మందికి రెండు పడక గదుల నిర్మాణం చేపడుతామంటూ మంత్రితో శిలా ఫలకం ఆవిష్కరణ చేపడుతున్నారని విమర్శిం చారు. నర్సాపూర్ మండలంలో పెద్దచింతకుంట, కాగజ్‌మద్దూరుతో పాటు ఇతర మండలాల్లో ఇప్పటివరకు ఒక్క ఇంటిని కూడా నిర్మించింది లేదని ఎద్దేవాచేశారు. 500 ఇళ్లల్లో అసలైన లబ్ధిదారులను పక్కన పెట్టి అనర్హులకు కేటాయించడం అన్యాయమన్నారు.

కాంగ్రెస్ హయాంలో చేపట్టిన అభివృద్ధి పనులకు మంత్రి హరీశ్, ఉపసభాపతి పద్మలు ప్రారంభించి తమ ప్రభుత్వానిగా చెప్పు కొంటున్నారని ఆరోపించారు. మూడేళ్లలో ప్రభుత్వం చేసిందేమీ లేదని, ఇప్పటికైనా పేదలకు ఉపయోగపడే పనులు చేయాలని హితవుపలికారు. ప్రజలకు మభ్యపెట్టి పాలిస్తున్నారన్నారు. నర్సాపూర్ సర్పంచి రమణా రావు, వైస్ ఎంపీపీ శ్రీనివాస్‌గుప్త, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి ఆంజనేయులుగౌడ్, మండల అధ్యక్షుడు మల్లేశం, సత్యంగౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, జీవన్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

# చట్టవిరుద్ధ పనులు చేపడితే కఠినంగా శిక్షిస్తాం
## భువనగిరి ఏసీపీ మోహన్‌రెడ్డి



యాదగిరిగుట్ట పట్టణం, అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మార్చుకొని చట్ట విరుద్ధమైన పనులకు పాల్పడితే పీట కేసులు నమోదు చేసి కఠినం శిక్షిస్తామని ఏసీపీ మోహన్‌రెడ్డి హెచ్చరించారు. శనివారం గుట్టలోని పాతగుట్ట రహదారిలోని గృహాలపై పోలీసులు నిర్వహించిన ఆకస్మికదాడుల్లో పట్టుబడిన 3 ముగ్గురు విటులు, ముగ్గురు నిర్వాహకులు, 8 మంది వ్యభిచారులను విలేకరుల ముందు ప్రవేశపెట్టి ఆదివారం గుట్ట ఠాణాలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నమ్మదగిన వ్యక్తి సమాచారంతో గుట్ట సీఐ ఆంజనేయులు, ఎస్సై లింగయ్య ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం ఆ గృహాలలో ఆకస్మికంగా తనిఖీలు చేపట్టామన్నారు. గుట్టలోని గృహాల్లో 8 మంది వ్యభిచారిణులతో వ్యాపారం సాగిస్తూ పట్టుబడినట్లు తెలిపారు. వీరిపై పలు కేసులు నమోదు చేసి కోర్టుకు తరలించామన్నారు. అంతకుముందు పట్టణ శివారు భువనగిరి మండల పరిధిలోని వడాయి గూడెంలో అక్రమ జంటలకు, అసాంఘిక కార్యకలాపాలను ఆశ్రయం కల్పిస్తున్న ఓ లాడ్జీని సీజ్ చేసినట్లు వెల్లడించారు. సమావేశంలో భువనగిరి సీఐ అర్జున్ తదితరులున్నారు

# ఆర్టీసీలో ఖాళీలను రెగ్యులర్ సిబ్బందితో భర్తీ చేయాలి

నల్గొండ : ఉమ్మడి జిల్లాలోని ఆర్టీసీ రీజియన్ పరిధిలో వివిద విభాగాల్లో ఖాళీగా ఉన్న పోస్టులను రెగ్యు లర్ సిబ్బందితో భర్తీ చేయా లని టీఎస్‌ఆర్టీసీ ఎన్‌ఎంయూ రీజినల్ కార్యదర్శి జి.ఎన్.రావు డిమాండ్ చేశారు.

# ఆచార్య జయశంకర్ సేవలు మరవలేం: రాజమణి

సంగారెడ్డి : ఆచార్య జయశంకర్ సేవలు మరవలేమని జడ్పీ అధ్యక్షురాలు రాజమణి మురళీ యాదవ్ అన్నారు. జడ్పీ కార్యాల యంలో జయశంకర్ జయంతిని పురస్కరిం చుకొని ఆయన చిత్ర పటానికి నివాళి అర్పిం చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... తెలంగాణ కోసం ఆయన తుదీ శ్వాస వరకు పోరాడారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో రవి, తదితరులు పాల్గొన్నారు.

సంగారెడ్డి మున్సిపాలిటీ: వ్యవసాయం, గ్రామీణ ఆర్థిక పరిపుష్టి, వైద్య రంగాల్లో వినూత్న పద్ధతులతో రాష్ట్ర ముఖచిత్రం మారుతుందని ఆచార్య జయశంకర్ ముందుగానే చెప్పారని, ఆయన ఆశయాల కోసం ప్రతి ఒక్కరం కృషి చేద్దామని జిల్లా సంయుక్త పాలనాధికారి వాసం వెంకటేశ్వర్లు అన్నారు. తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య జయశంకర్ జయంతి వేడుకలు జిల్లా పాలనాధికారి సమావేశ మందిరంలో నిర్వహిం చారు. జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమంలో తొలి దశ నుంచి చివరి వరకు అలుపెరగని పోరాటం చేసిన మహనీయుడని పేర్కొన్నారు. కార్యక్రమం లో మెప్మా పీడీ అంబదాస్, స్త్రీ, శిశు సంక్షే మాధికారిణీ మోతి, జిల్లా పాలనాధికారి ఏవో కృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# తండాల్లో తీజ్ సంబరాలు



బజార్‌హత్నూర్ : కాలం మారుతున్నా.. బంజారాలు అనాదిగా వస్తున్న సంప్రదాయాలకే విలువనిస్తున్నారు. ఉత్సవాల్లో తీజ్ పండగ ఒకటి. జీవనోపాధి కోసం ఇతర ప్రాంతాలకు తరలివెళ్లినా తీజ్ పండగ వచ్చిందంటే తమ స్వస్థలాలకు చేరుకుంటారు.

దసరా, తీజ్, హోలీ పండగలను బంజారాలు అత్యంత ఘనంగా జరుపుకొంటారు. ఇందులో తీజ్ పండగను భక్తిశ్రద్ధలతో పెళ్లికాని యువతులు జరుపుకొంటారు. తొమ్మిది రోజులపాటు అల్పా హారంగా ఆకుకూరలు, సజ్జరొట్టెలు మాత్రమే తీని పూజలు చేస్తారు. పండగలో భాగంగా బుట్టల్లో గోధుమ గడ్డి మొలకలు పెంచుతారు. ఇవి ఎంత పచ్చగా ఉంటే భవిష్యత్తులో యువతులకు పెళ్లి అయి వారి సంసారం అంత పచ్చగా ఉంటుందని వారి విశ్వాసం. వయస్సుతో ప్రమేయం లేకుండా ప్రతి ఒక్క మహిళ ఉయ్యాల వూగడం తీజ్ పండగలో ఓ సంప్రదాయం. అనంతరం మొలకలను బుట్టల నుంచి వేరు చేసి సమీపంలో ఉన్న బావులు, చెరువుల్లో నిమజ్జనం చేస్తారు. అక్కడే వెంట తెచ్చుకున్న రొట్టెలు ఆకుకూరలను భుజిస్తారు. తర్వాత యువతుల సోదరులు నీళ్లతో యువతుల పాదాలు కడిగి నమస్కారాలు చేయడంతో పండగ ముగుస్తుంది.

ప్రతిరోజు యువతులు స్నానమాచరించి అగరబత్తీలతో తీజ్ బుట్టలకు మూడుసార్లు ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. దీంతో పాటు రోజూ వారి వారి బుట్టల్లో నీళ్లు పోసి కొబ్బరికాయలు కట్టి మొక్కులు చెల్లిస్తారు. ఇలా ఎనిమిదోరోజు డంబోలి పండగను నిర్వహిస్తారు. ఆరోజు ప్రతి ఇంటి నుంచి బియ్యం, బెల్లం సేకరించి తీజ్ బుట్టల వద్ద ఏర్పాటు చేస్తారు. అన్నింటిని కలిపి పాయసం తయారుచేస్తారు. అనంతరం తండా నుంచి గొర్రె పొట్టేళ్లను ఒక్కచోట బలి ఇచ్చి ఇంటింటికి అందజేస్తారు. తొమ్మిదో రోజు మధ్యాహ్నం పందిరిపై నుంచి బుట్టలను కింద ఉంచి గిరిజన నృత్యాలతో పాటలు పాడుతారు. తండాకు చెందిన యువకులు, చిన్నారులు వరుసగా కూర్చుంటారు. తీజ్ బుట్టల నుంచి మొలకలను తొలగించి పురుషుల తలపాగాలో పెడతారు. పురుషులపై వేసిన మొలకలను ఇంటికి తీసుకెళ్లి దేవుని వద్ద పెట్టి పూజిస్తారు.

# సింగూరు జలాలతో సస్యశ్యామలం

కౌడిపల్లి: సింగూరు జలాలతో చెరువులు, కుంటలను నింపి నర్సాపూర్ నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేసేందుకు కృషి చేస్తున్నామని నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి పేర్కొన్నారు. కౌడిపల్లి గ్రామ శివారులోని పెద్దచెరువు వద్ద కట్టమైసమ్మకు, గంగమ్మ తల్లికి పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. వర్షాభావ పరిస్థితులకు శాశ్వత పరిష్కారంగా సింగూరు జలాలు మళ్లించడమే ఏకైక పరిష్కారమని తెలిపారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్, భారీ నీటిపారుదల శాఖ మంత్రి హరీశ్‌ల దృష్టికి తీసుకెళ్తానని చెప్పారు. వర్షాలు సమృద్ధిగా కురవాలని కోరారు. కట్టమైసమ్మ ఆలయ నిర్మాణానికి చర్యలు తీసుకుంటామన్నారు. చెరువు బాగుకు అదనంగా రూ.95 లక్షలు మంజూరయ్యాయని, వర్షాకాలం ముగియగానే పనులు ప్రారంబి స్తామన్నారు. ఉపసర్పంచిలు వెంకటేశ్వర్‌రెడ్డి, లక్ష్మణ్, మహ్మద్ నగర్ సహకార సంఘం వైస్ ఛైర్మన్ నవీన్‌కుమార్, తెరాస ముఖ్య నాయకులు నర్సింహారెడ్డి, పురుషోత్తం, క్రిష్ణాగౌడ్, సత్యనారాయణ, ముదిరాజ్ సంఘాల నాయకులు రెడ్డినర్సింలు, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

నర్సాపూర్ నియోజకవర్గంలోని వెల్దుర్తి, నర్సాపూర్‌లో రాష్ట్ర మంత్రి హరీశ్‌రావు పర్యటిస్తారని స్థానిక ఎమ్మెల్యే మదన్‌రెడ్డి తెలిపారు. ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. ఉదయం పది గంటలకు హైదరాబాద్ నుంచి మంత్రి బయలుదేరి 11గంటలకు వెల్దుర్తి మండలం కొప్పులపల్లిలో 33/11 కేవీ విద్యుత్తు ఉపకేంద్రాన్ని ప్రారంభిస్తారని చెప్పారు. 12 గంటలకు వెల్దుర్తిలో రెండు పడక గదుల ఇళ్లకు శంకుస్థాపన, 12.30కు ప్రభుత్వ జూనియర్ కళాశాల భవనాన్ని ప్రారంభిస్తారని వివరించారు. మధ్యాహ్నం ఒంటి గంటకు కల్యాణలక్ష్మి చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేస్తారని, అనంతరం అక్కడే స్థానిక నేతలతో చర్చిస్తారన్నారు. బాలాజీ ఫంక్షన్ హాలులో భోజనం చేస్తారని అన్నారు. మధ్యాహ్నం 2 గంటలకు వెల్దుర్తి వెళ్లే మార్గంలో రెండు పడక గదుల ఇళ్ల నిర్మాణాలకు భూమిపూజ చేస్తారని చెప్పారు. సాయంత్రం 4 గంటల వరకు ఇక్కడే ఉండి నర్సాపూర్ రాయరావు చెరువు అభివృద్ధి పనులను, మండలంలోని పెద్దచింతకుంటలో నిర్మాణం పూర్తయిన ప్రభుత్వ డిగ్రీకళాశాల పక్కాభవనాలను సందర్శిస్తారని చెప్పారు. సమావేశంలో తెరాస జిల్లా అధ్యక్షుడు మురళీయాదవ్, మండల అధ్యక్షుడు చంద్ర శేఖర్, పట్టణ అధ్యక్షుడు భిక్షపతి, సురేశ్‌గౌడ్ తదితరులున్నారు.

# విజయభాను

## సంపాదకీయం

## స్థిరాస్థి రంగ నియంత్రణ

ఇంతకాలం స్థిరాస్తి రంగంలో మోసాలు ఉంటాయని జడుసుకొని దూరం ఉన్న మధ్య తరగతి, దిగువ మధ్య తరగతి కొనుగోలుదార్లు ఇప్పు డు ధైర్యంగా ముందుకు వస్తారు. పట్టణ ప్రాంతంలో ఉండే నిర్మాణ ప్రాజెక్టులను తనిఖీ చేసుకొని ధైర్యంగా కొనుక్కోవచ్చు. స్థిరాస్తి రంగంలో ఉండే మోసాల వల్ల ఇతర రంగాలలో మదుపు చేసిన వారు, ఇప్పుడు ఈ వైపు దృష్టి సారిస్తారు. దీనివల్ల క్రమంగా రియల్ ఎస్టేట్ రంగం మరింత బలపడుతుంది. స్థిరాస్తి వ్యాపార రంగం పద్ధతి ప్రకారం జరుగడం అన్ని పక్షాలకూ శ్రేయోదాయకం. స్థిరాస్తి రంగ నియంత్రణకు, అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం రూపొందించిన నిబంధనలు ప్రశంసనీయంగా ఉన్నాయి. కొత్త నిబంధనలు స్థిరాస్తి కొనుగోలుదారులకు మోసాలు జరుగకుండా భరోసా కల్పిస్తున్నయి. ఈ రంగంలో మోసాలను అరికట్టడానికి నిబంధనలను కట్టుదిట్టం చేస్తూనే, వ్యాపారాభివృద్ధికి దోహదపడటం రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం. ఇప్పటికే స్థిరాస్తి నియంత్రణ చట్టాన్ని (రెరా) తెచ్చిన కేంద్రం వీటిని రాష్ట్రాలు అమలు చేయడానికి మూడు నెలల వ్యవ ధి ఇచ్చింది. అయితే కొన్ని రాష్ట్రాల్లో ఈ చట్టం స్పష్టంగా లేకపోవడంతోపాటు ఇతత్రతా విమర్శలు ఉన్నాయి. కానీ తెలంగాణ రాష్ట్రం అమలులోకి తెచ్చిన కొత్త నిబంధనలు మాత్రం స్పష్టం గా మోసాలకు తావివ్వకుండా ఉన్నాయి. కేంద్ర చట్టంలో కనీస మార్పులు మాత్రమే చేసి వీలైనంత వరకు యథాతథంగా అమలు చేయడంలో తెలంగాణ ప్రభుత్వం సఫలమైంది. కొత్త నిబంధనల వల్ల స్థిరాస్తి వ్యాపారంలో పారదర్శకత, జవాబుదారీతనం నెలకొంటుంది. స్థిరాస్తి రంగమంటేనే అనేక చిక్కులతో కూడుకున్నదనీ, మోసాలు ఉంటాయని కొనుగోలు దారులు భయపడుతూ ఉంటారు. ఇంతకాలం ఇంటి స్థలం లేదా ఇల్లు కొనుగోలుదారులు మోసపోతే వెంటనే వారిని ఆదుకునే దిక్కులేదు. జీవితకాలమంతా కష్టపడి కూడబెట్టుకున్న సొమ్ముతో ఎక్కడైనా ఇంటి స్థలం కొని, ఇల్లు కట్టుకొని ప్రశాంతంగా గడుపాలని వృద్ధులు కోరుకుంటారు. తీరా స్థలం కొన్న తరువాత మరొకరు వచ్చి తమదని అనవచ్చు. లేదా అధికారులు వచ్చి అది పార్క్ స్థలమని లేదా మరొకటని అభ్యంతరం చెప్పవచ్చు. ఇట్లా వ్యాపారుల చేతిలో మోసపోయిన ఉదంతాలు అనేకం ఉన్నాయి. కష్టార్జితం కోల్పోయిన బాధ జీవితాంతం మనసును తొలుస్తూ ఉంటే, వృద్ధాప్యంలో నీడలేని బతుకవుతుంది. ఇటువంటి మోసాలు జరుగకుండా తాజా నిబంధనలను రూపొందించారు. ఇంతకాలం స్థిరాస్తి వ్యాపారులు మోసం చేస్తే శిక్షించడానికి చట్టాలు ఉన్నాయి. అయితే కొనుగోలుదారులు న్యాయం పొందడం దీర్ఘకాల ప్రయాస. ఇప్పుడు మోసాలను ముందుగానే అరికట్టే విధంగా కొత్త నిబంధనలున్నాయి. ఇప్పుడు స్థిరాస్తి వ్యాపారి ముందుగా తమ ప్రాజెక్టును నమోదు చేయించుకొని అన్ని అనుమతులు పొందేవరకు ఒక్క అమ్మకం కూడా జరుపడానికి వీలులేదు. కనీ సం ప్రకటనలు చేయడానికి కూడా వీలులేదు. స్థిరాస్తి వ్యాపార సంస్థ తమ వివరాలన్నిటినీ రెరా వెబ్‌సైట్‌లో పొందుపరుచవలసి ఉంటుంది. ప్లాటు, ఇల్లు లేదా అపార్ట్‌మెంట్ కొనుక్కోవాలనుకునే వారు సంబంధిత వెబ్‌సైట్‌లో ప్రాజెక్టుకు సం బంధించిన వెబ్‌సైట్ చూసి వివరాలన్నీ తెలుసుకోవచ్చు. నిర్మాణ ప్రాజెక్టు చేపడుతున్న స్థిరాస్తి సంస్థ జాతకం అంతా వెబ్‌సైట్‌లో ఉంటుంది. నిర్మాణ ప్రాజెక్టు ప్రణాళిక, అనుమతులు, భూమి రికార్డు లు, ప్రాజెక్టు ప్రమోటరు ఫోటోలతో సహా వివరాలన్నీ అందులో ఉంటాయి. నిర్మాణ సంస్థ మూడేం డ్ల బ్యాలెన్స్‌షీట్లు, వార్షిక నివేదికలు కూడా ఉంటా యి. దీనివల్ల ఆయా సంస్థలను నమ్మవచ్చా లేదా అనేది కొనుక్కునేవ్యక్తి నిర్ధారించుకుంటా డు. అనుమతి లేకుండా ప్రకటనలు ఇచ్చినా, అమ్మినా నిర్మాణ ప్రాజెక్టులో పది శాతం అపరా ధ రుసుము చెల్లించవలసి ఉంటుంది. అదే నేరం మళ్ళా చేస్తే మూడేండ్లు ఖైదు అనుభవించవలసి వస్తుంది. రియల్ ఎస్టేట్ ఏజెంట్లు (లేదా కన్సల్టెన్సీ సంస్థలు) కూడా రిజిస్టరు చేయించుకోవలసి ఉంటుంది. మోసాలకు పాల్పడితే రిజిస్ట్రేషన్ రద్దవుతుంది. దీనివల్ల దళారులు తాము అమ్ముతున్న ప్లాట్లు, ఇండ్లు అనుమతులు గలవేనా అనేది నిర్ధారించుకుంటారు. దళారుల మాటలు నమ్మి కొనుక్కునే వారు మోసపోవడం ఉండదు. కొత్త నిబంధనలు అమలులోకి రావడం వల్ల స్థిరాస్తి వ్యాపార రంగం మార్పులకు లోనవుతుంది. ఇందుకు కొంత సమయం పడుతుంది. అంతే తప్ప దీనివల్ల వ్యాపారం దెబ్బతినడమంటూ ఉండదు. రాతోరాత్ రియల్ ఎస్టేట్ వ్యాపారిగా అవతారం ఎత్తి, నియమ నిబంధన లు పాటించి తీరాల్సిందే..

## చైనా కూతలే తప్ప.. యుద్ధం చేయకపోవచ్చు!

న్యూఢిల్లీ: డోక్లామ్ ప్రతిష్టంభనపై చైనా రోజుకో రెచ్చగొట్టే వ్యాఖ్య చెస్తున్నప్పటికీ ఆ దేశం భారత్‌పై యుద్ధానికి దిగకపోవచ్చునని కేంద్ర రక్షణశాఖ భావిస్తోంది. డోక్లామ్ నుంచి భారత సైనికులను తరిమికొట్టేందుకు 'చిన్నపాటి మిలిటరీ ఆపరేషన్'ను సైతం అది చేపట్టే అవకాశం తక్కువేనని రక్షణశాఖ వర్గాలు పేర్కొన్నాయి. ఈ వివాదం నుంచి ఇటు భారత్, అటు చైనా మర్యాదగా బయటపడాలంటే రెండు దేశాలూ డోక్లామ్ నుంచి తమ సైన్యాలను ఉపసంహరించుకోవడం ఒక్కటే మార్గమని తెలిపాయి. ఒకవేళ అందుకు ఒప్పుకోకుండా చైనా జగడానికికానీ, యుద్ధానికికానీ దిగితే.. దానిని ఎదుర్కోవడానికి భారత సైన్యం సర్వసన్నద్ధంగా ఉందని, చైనాకు చెందిన పీపుల్ లిబరేషన్ ఆర్మీ (పీఎల్ఏ) ఏదైనా దుస్సాహసానికి ఒడిగడితే తిప్పికొట్టేందుకు సరిహద్దుల్లో తమ సన్నద్ధతను పెంచిందని రక్షణశాఖ వర్గాలు వెల్లడించాయి.

గత 50 రోజులుగా సిక్కిం-భూటాన్-టిబెట్ ట్రై జంక్షన్‌లోని డోక్లామ్ కొండప్రాంతంలో భారత్-చైనా సైనికుల మధ్య ప్రతిష్టంభన కొనసాగుతున్న సంగతి తెలిసిందే. ఇరుదేశాల సైన్యాలు కేవలం వందల మీటర్ల దూరంలో మోహరించి ఉన్న ప్రస్తుత తరుణంలో చైనా మీడియా తరచూ రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తోంది. డోక్లామ్ నుంచి భారత సైన్యాన్ని తరిమేసేందుకు పీఎల్ఏ చిన్నపాటి సైనిక ఆపరేషన్‌ను చేపట్టవచ్చునని గ్లోబల్ టైమ్స్ పత్రిక పేర్కొన్న సంగతి తెలిసిందే. చర్చలు, శాంతియుత మార్గంలోనే ఈ వివాదాన్ని పరిష్కరించుకోవాలని భావిస్తున్నట్టు ఇప్పటికే విదేశాంగమంత్రి సుష్మా స్వరాజ్ పార్లమెంటులో వెల్లడించారు.

## 'గర్విస్తున్నా.. నీది గొప్ప నిర్ణయం తల్లి'

న్యూఢిల్లీ: తనను నడిరోడ్డుపై వెంబడించి వేధించారంటూ హరియాణా బీజేపీ చీఫ్ సుభాష్ బరాల కొడుకు వికాస్ బరాలాపై ఫిర్యాదు చేయడంతోపాటు ఈ కేసు విషయంలో పోరాటం తీవ్రతరం చేసిన బాధితురాలు వర్ణికా కుందుకు ఆమె తండ్రి ఐఏఎస్ అధికారి వీరేందర్ కుందు మరింత అండగా నిలిచారు. ఆమె తీసుకున్న నిర్ణయంపట్ల హర్షం వ్యక్తం చేశారు. మన సమాజంలో పేరుకుపోయిన దురాభిమానంపై నువ్వు పోరాటం చేయాలని నిర్ణయించుకున్నందుకు గర్వంగా ఉంది. ఈ కేసు ద్వారా ఒక ఐఏఎస్ అధికారిని అయిన తనకు ఎలాంటి సమస్యలు వస్తాయోనని నువ్వు అస్సలు ఆలోచించకు. నా జీవితానికి ఈ కేసుకు ముడిపెట్టుకొని భయపడకు' అంటూ ఆమెకు ధైర్యం నూరి పోశారు.

ఎట్టి పరిస్థితుల్లో నేరస్తులను విడిచిపెట్టకూడదని, వారికి శిక్షపడాల్సిందేనని ఆయన ఫేస్‌బుక్‌లో రాసుకొచ్చారు. ప్రశాంతంగా ఉన్న జీవితాలు గందరగోళంగా మారుతాయేమోనని నేరస్తులను ఎట్టిపరిస్థితుల్లో విడిచిపెట్టకూడదని ఆయన పోస్ట్‌లో చెప్పారు. హరియాణాలో ఐఏఎస్ అధికారిగా పనిచేస్తున్న వీరేందర్ కుందు కుమార్తె ఒంటరిగా కారులో వెళుతుండగా వికాస్ బారాల అతడి స్నేహితుడు వేధించే ప్రయత్నం చేశారు. ఆమెను నడిరోడ్డుపై వెంటాడారు. చండీగఢ్‌లో శుక్రవారం రాత్రి బాధితురాలు కారులో తన ఇంటికి వెళ్తుండగా.. మద్యం మత్తులో ఉన్న వికాస్, అతని స్నేహితుడు ఆశిష్ తమ ఎస్‌యూవీ వాహనంలో తరిమారు.

కారు ఆపాలని యువతిని పదే పదే హెచ్చరించారు. దీంతో ఆమె పోలీస్ హెల్ప్ లైన్ నంబర్‌కు కాల్ చేసి విషయాన్ని తెలిపింది. పోలీసులు అక్కడికి చేరుకునేలోగా ఆమెను నిలువరించి మరీ ఆ ఇద్దరూ వేధించారు. దీంతో పోలీసులు సంఘటనాస్థలంలోనే వికాస్‌ను, ఆశిష్‌ను అరెస్ట్ చేశారు. అనంతరం పోలీసులు ఇద్దరు నిందితుల్ని బెయిల్‌పై విడుదల చేశారు. రాజకీయ ప్రాబల్యమున్న కుటుంబానికి చెందిన నిందితులపై పోలీసులు కిడ్నాప్ అభియోగాలు నమోదుచేయకపోవడంతో హరియాణాలోని బీజేపీ సర్కారుపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

## తక్కువ ఖర్చుతో ఆ సర్వీసులు- గో ఎయిర్



కోల్‌కత్తా: ప్రయివేటు విమానయాన సంస్థ గో ఎయిర్ విదేశాలు వెళ్లాలనుకునే విమాన ప్రయణికులకు ఊరటనందిస్తోంది. త్వరలోనే తక్కువ ఖర్చుతో నడిచే విదేశీ విమాన సర్వీసులు ప్రారంభించనున్నామని ప్రకటించింది.

తమ విదేశీ కార్యకలాపాలను త్వరలోనే ప్రారంభిస్తామని గో ఎయిర్ మేనేజింగ్ డైరెక్టర్ హెహ వాడియా వెల్లడించారు. ఈ ఏడాది అక్టోబర్ నుంచి తమ విదేశీ గో ఎయిర్ విమానాలను ప్రారింభిచనున్నామని ఆయన అన్నారు.

ప్రారంభంలో ఆసియా రీజన్ తమ సేవలను ప్రారంభిస్తామన్నారు. ప్రస్తుతం ఉన్న 24-బలమైన విమానాలకు తోడు నియో ఎ320 143 ఎయిర్ బస్‌లకు ఆర్డర్‌చేసినట్టు పేర్కొన్నారు. వీటిలో అయిదింటిని ఇప్పటికే తమకు అందాయని, ఇంజీన్ లోపాల కారణంగా డెలివరీ ఆలస్యమవుతున్నట్టు వాడియా వివరించారు.మరోవైపు ప్రభుత్వ రంగ విమాన సంస్థ ఎయిర్ ఇండియా వాటాల కొనుగోలుపై మరో వైమానిక సంస్థ ఇండిగోకు పోటీగా రానుందా అని ప్రశ్నించినపుడు అలాంటిదేమీలేదని స్పష్టం చేశారు. అలాగే సంస్థ ఐపీఓకు వచ్చే అంచనాలను కూడా ఆయన కొట్టి పారేశారు.

## రాజ్యసభ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ప్రఫుల్ పటేల్ షాక్

న్యూఢిల్లీ : గుజరాత్ నుంచి కాంగ్రెస్ తరపున పెద్దల సభకు బరిలో నిలిచిన అహ్మద్ పటేల్‌కు మరో ఎదురుదెబ్బ తగిలింది. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు బీజేపీ శిబిరంలోకి క్యూ కడుతున్న క్రమంలో తాజాగా నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ నేత ప్రఫుల్ పటేల్ వ్యాఖ్యలు ఆ పార్టీని మరింత కలవరపెడుతున్నాయి. జ్యసభ ఎన్నికల్లో గుజరాత్ నుంచి ఏ అభ్యర్థికి మద్దతు ఇవ్వాలనేదానిపై తమ పార్టీ ఇంకా ఓ నిర్ణయం తీసుకోలేదని ఆయన ప్రఫుల్ పటేల్ వ్యాఖ్యానించారు. 2012 గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల్లో శరద్ పవార్ సారథ్యంలోని ఎన్‌సీపీ కాంగ్రెస్‌తో కలిసి పోటీచేసింది. గుజరాత్ శాసనసభలో ఆ పార్టీకి ఇద్దరు ఎమ్మెల్యేలున్నారు. గుజరాత్ నుంచి ముగ్గురు రాజ్యసభకు ఎంపికవనుండగా వారిలో బీజేపీ నుంచి అమిత్ షా, స్మృతీ ఇరానీలు సులభంగా ఎన్నికవనున్నారు. మూడో అభ్యర్థిగా కాంగ్రెస్ నుంచి తిరిగి బరిలో నిలిచిన అహ్మద్ పటేల్‌కు 45 మంది ఎమ్మెల్యేల మద్దతు అవసరం. సీనియర్ నేత వాఘేలా మద్దతుదారులు రాజీనామా చేయడంతో కాంగ్రెస్ పార్టీ వద్ద ప్రస్తుతం 44 మంది ఎమ్మెల్యేలు మాత్రమే ఉన్నారు. ఈ నేపథ్యంలో అహ్మద్ పటేల్ గెలువాలంటే ఎన్సీపీ మద్దతు కీలకమని కాంగ్రెస్ భావిస్తోంది.

## కవి సమయం

### "అభినవ గీతాంజలి"

'శ్రమ'కు తగిన మూల్యం లభించే రోజు
శ్రామిక జీవితాల్లో సిరికాంతులు మెరిసే రోజు
పల్లె గుండెల్లో మల్లెలు విరిసే రోజు
సంపూర్ణ గ్రామీణ వికాసం సాధించిన రోజు
నేలను నమ్మిన రైతన్నల బతుకుల్లో
ఆశల హరివిల్లులు చిగురించే రోజు
పారంపర్య వృత్తుల ప్రాభవం పెరిగే రోజు
కళలకు ఆదరణ పెరిగే రోజు
కులమత వర్గ విభేదాల్లేని సామరస్యపురోజు
సంకుచిత భావాలు పొడసూపని రోజు
ధరల దాడి లేని రోజు
అలజడులు... ఆపదలు దరి చేరని రోజు
అంటరాని కంటపడని వ్యాధులు సోకని రోజు
అందరికీ ఆరోగ్యం అందే రోజు
ప్రశాంత చిత్తంతో మనగలిగే రోజు
ఓ పరమాత్మా! మానవాళికి అనుగ్రహించు!

...కె.వి.ఎస్. నరసింహం

## పంచాంగం

మాసం : శ్రావణ ; తిథి : బ. పాడ్యమి రా.11.41; ధనిష్ఠ తె.5.14; ఉ.వ.8.11ల 9.52.

మంగళవారం 08-08-2017

**మేషం** : వాహనం నడుపుతున్నపుడు ఏకాగ్రత అవసరం. ఉద్యోగ భద్రత వల్ల భవిష్యత్ పట్ల భరోసా వస్తుంది.తరచూ దైవ కార్యాల్లో పాల్గొంటారు. ఆత్మ విశ్వాసంతో సవాళ్ళను ఎదుర్కొంటారు. రాబోయే ఆదాయానికి తగినట్టుగా ప్రణాళికలు రూపొందించుకుంటారు. పెద్దలను అనా రోగ్య సమస్యలు బాధిస్తాయి. వృత్తి వ్యాపారాల కోసం ధనం అధికంగా వెచ్చిస్తారు. **వృషభం** :బ్యాంకు వ్యవహారాలలో అపరిచిత వ్యక్తుల పట్ల అవసరం. బంధువుల విషయంలో తలదూర్చడం కంటే మీ పనులు మీరు చేసుకోవడం మంచిది. మీ సంతానం మీ మాటను గౌరవిస్తారు. మీ సంతానంతో ఉల్లాసంగా, ఉత్సాహంగా గడుపుతారు. స్త్రీలకు ప్రకటనలు, స్కీముల పట్ల అవగాహన అవసరం. **మిథునం** : పాత మిత్రుల కలయికతో గత అనుభవాలు జ్ఞప్తికి వస్తాయి. దీర్ఘకాలంగా కోర్టులో ఉన్న కేసు ఒకటి మీకు ఊరటనిస్తుంది. స్త్రీలు గృహోపకరణాలు కొనుట పట్ల ఆసక్తి చూపుతారు. రాబడికి తగినట్లుగా ఖర్చులు ఉంటాయి. దైవ కార్యాల పట్ల ఆసక్తి పెరుగుతుంది. **కర్కాటకం** : వృత్తుల వారు ఆర్థికంగా నిలదొక్కుకుంటారు. సాహస ప్రయత్నాలు విరమించండి. పలుకు బడి ఉన్న వ్యక్తులతో పరిచయాలేర్పడతాయి. కుటుంబీకుల కోసం ధన బాగా వ్యయం చేస్తారు. ఉద్యోగస్తులు సమర్థంగా పనిచేసి పై అధికారులను మెప్పిస్తారు. ఒక కార్యం నిమిత్తం ఆకస్మికంగా ప్రయాణం చేస్తారు. **సింహం** : పత్రిక, ప్రింటింగ్ రంగాల వారికి ఓర్పు, అంకితభావంతో శ్రమించాల్సి ఉంటుంది. స్త్రీలకు పనివారతో ఇబ్బందులు తలెత్తుతాయి. మీరు ఎంతోకాలంగా ఎదురు చూస్తున్న మిత్రులను కలుసుకుంటారు. చేతివృత్తుల వారికి సదావకాశాలు లభిస్తాయి. విద్యార్థుల ప్రేమ వ్యవహా రాలకు దూరంగా ఉండటం మంచింది. **కన్య** : ఇంటా బయట అధిక కృషి అనంతరం మంచి ఫలితాలను పొందుతారు. కొబ్బరి, పండ్ల, పూల, చిరు వ్యాపారులకు కలిసిరాగలదు. హామీలు, మధ్య వర్తిత్వా లకు దూరంగా ఉండటం మంచిది. స్త్రీలకు ఆర్జనపట్ల ఆసక్తి, అందుకు అనువైన పరి స్థితులు నెలకొంటాయి. నిరుద్యోగులు వచ్చిన అవకాశాలను చేజార్చు కుంటారు. **తుల** : నూతన టెండర్ల విషయమై ప్రముఖులతో సంప్ర దింపులు జరుపు తారు. స్త్రీలకు ఆరోగ్యకరమైన సంప్రదింపులు జరుపుతారు. సభలు, సమావేశాలలో కొత్త పరిచయాలు ఏర్పడతాయి. అనుకోని ఖర్చులు, ఇతరాత్రా సమస్యల వల్ల మానసిక ప్రశాంతత లోపిస్తుంది. **వృశ్చికం** : బంధువుల రాకపోకలు అధికమవుతాయి. నూతన పెట్టుబడులు, వ్యాపారాల విషయంలో పునరాలోచన అవసరం. రుణాలు తీరుస్తారు. మీ సంతానం వివాహం, విద్య విషయాల పట్ల ప్రత్యేక శ్రద్ధ కనుపరుస్తారు. కోర్టు వ్యవహారాలు వాయిదా పడతాయి. పోస్టల్, ఎల్.ఐ.సి ఏజెంట్లకు ఆర్థికంగా బాగుంటుంది. **ధనుస్సు** : ధన వ్యయంలో ఏకాగ్రత వహించండి. ఉద్యోగస్తులకు పనిభారం, విశ్రాంతి లోపం వంటి చికాకులు అధికంగా ఉంటాయి. దైవ, సేవా కార్యక్రమాలకు సహాయ సహ కారాలు అందిస్తాయి. వస్త్ర, బంగారు, ఫ్యాన్సీ, పచారీ వ్యాపారులకు సంతృప్తి, పురోభివృద్ధి. **మకరం** : గృహ మార్పులు, మరమ్మతులు అనుకూలిస్తాయి. స్త్రీల, ఆలోచనలు, అభిప్రాయాలకు మంచి స్పందన లభిస్తుంది. హోటల్, తిను బండరాలు, చిరు వ్యాపారులకు అశాజనకం. ప్రింటింగ్ రంగాల వారికి ఒత్తిడి బాగా ఉంటుంది. ప్రతి పనిలోనూ ఎదుటివారి నుంచి విమర్శలు రాకుండా జాగ్రత్త తీసుకోవలసి ఉంటుంది. **కుంభం** : మీ యత్నాలకు కుటుంబీకుల సహకారం అందుతుంది. ఆస్తి పంపకాలు, భూ వివాదాలు ఒక కొలిక్కి వస్తాయి, వాహనం విలువైన వస్తువులు ఇతరులకిచ్చే విషయంలో లౌక్యంగా మెలగండి. విద్యార్థులు క్రీడలు, క్విజ్ పోటీల్లో రాణిస్తారు. గృహ నిర్మాణాలలో స్వల్ప అడ్డంకులు, చికాకులు ఎదుర్కొంటారు. **మీనం** :సత్కాలం ఆసన్నమైంది, అనుకున్న పనులు ఆశించినంత చురుకుగా సాగవు. ఉద్యోగస్తులు యూనియన్ కార్యకలాపాల్లో తలమునకలై ఉంటారు.

# హనుమాన్ చాలీసా యొక్క ప్రాముఖ్యత



హనుమాన్ చాలీసా అంటే ఆత్మలకు భయం అని మరియు హనుమంతుడు అంటేనే ర్యానికి మారుపేరు అని తెలియచెప్పిన ఈ చాలీసా అత్యంత ప్రసిద్ధి చెందింది. అత్యంత శక్తివంతమైనది అని పిలువబడుతున్న ఈ హనుమాన్ చాలీసాను శ్రీరామచంద్ర భక్తుడు గొప్ప నైష్ఠిక భక్తుడు, తులసీదాస్ రచించారు. తులసీదాస్, రచించిన రచనలలో అత్యంత ఉత్తమమైనది, ముఖ్యమైనది తులసీ రామా యణము. హనుమాన్ చాలీసా ప్రాము ఖ్యత ఏమిటి అనే ప్రశ్నకు వస్తే, చాలీసాలోని శ్లోకాలకు అర్థమేమిటి, దీనియొక్క శక్తివంత మైన మహిమ ఏమిటి అనే విషయాన్ని మనం తెలుసు కుందాము. ఈ వ్యాసం హనుమాన్ చాలీసా యొక్క ప్రాముఖ్యత గురించి తెలియ చెపుతుంది. దాదాపు హనుమాన్ చాలీసాలోని ప్రతి పదం అనేక రకాల ప్రయోజనాలతో ముడిపడి ఉంది. వివిధ శ్లోకాలను దోహాలుగా కూడా పిలుస్తారు. చాలీసాలోని కొన్ని ముఖ్యమె%న శ్లోకాలను మరియు హనుమాన్ చాలీసా చదవటంవలన కలిగే మొత్తం ప్రయోజనాలను మనం ఇక్కడ పరిశీలిద్దాం.

హనుమాన్ చాలీసాలోని ప్రారంభ దోహా జయ హనుమాన్ జ్ఞాన గుణ సాగర వల్లే వెయటం వలన జీవితంలో స్వాభావిక దివ్య జ్ఞానాన్ని పొందుతారు. ఈ జ్ఞాన సహాయంతో, జీవితంలో ప్రతిష్టంభించిన అనేక సవాళ్లు, దాదాపు అసాధ్యం అనుకున్న వాటిని సాధించగలుగుతారు. మహావీర్ విక్రమార్కుడుతో మొదలయ్యే 'మూడవ దోహా' ప్రజలలో బలాన్ని నింపుతుంది మరియు అవాంఛనీయమైన సహవాస ప్రభావాలనుండి బయట పడడానికి సహాయ పడుతుంది. చాలీసాలోని ఏడవ మరియు ఎనిమిదవ శ్లోకాలు, శ్రీరాముడి ఆత్మతత్వాన్ని అర్థం తెలియచేస్తాయి మరియు దేవుని దివ్యసన్నిధికి చేరువ చేస్తాయి. 14వ మరియు 15వ దోహాలు ఒక వ్యక్తి కీర్తిప్రతిష్టలు పొందటానికి సహాయం చేస్తాయి. మీ పనులు నిర్వహించడానికి కావలసిన సామర్థ్యం మరియు మీ సామ ర్థ్యం పట్ల అందరి ప్రశం సలు అందు కుంటారు. 11వ ఛౌపయి చదవటం వలన పాములు మరియు విష జంతువుల భయం తొలగించడానికి సహాయం లభిస్తుంది. 16వ మరియు 17 ఛౌపయిస్ చదటం వలన జీవితంలో కోరుకున్న స్థానానికి ఎదగటానికి సహాయ పడుతుంది. అది ఒక కార్యాలయంలో వద్ద ప్రమోషన్లు కావొచ్చు లేదా ఉద్యోగానికి సంబంధించినది అయి ఉండవొచ్చు. 20వ దోహా చదవటం వలన జీవితంలో అనేక సవాళ్లను అధిగమించవొచ్చు మరియు అనేక అడ్డంకులు తొలగిపోయి లక్ష్యాలను సాధించడంలో సహాయపడుతుంది. 24వ ఛౌపయి, ముఖ్యమైనది, ఢాకిణి పిశాచాలు, భూతాలు మరియు చేతబడి ప్రభావాలు పడకుండా ఉండటానికి సహాయ పడుతుంది.

చాలీసాలోని ప్రతి దోహాతో ముడిపడి జీవులకు అనేక లాభాలు ఉన్నాయి. అందువలన హనుమాన్ చాలీసాకు గొప్ప ప్రాముఖ్యత ఉన్నది.

## సంకీర్తన



రోజుకి రూ. 25/- మాత్రమే
Size 1x3
Minimum 7 days
విజయభాను క్లాసిఫైడ్స్
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్: 2564353, 2569004

# 9న ఆదివాసీ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకోవాలి

ఉట్నూరు : ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని 9న ఘనంగా జరుపుకోవాలని ఆదిమ గిరిజన సంక్షేమ, సలహా కమిటీ ఛైర్మన్ కనక లక్కేరావు, ఆదివాసీ సంఘాల నాయకులు అన్నారు. ఉట్నూరు ఐటీడీఏ ప్రాంగణంలో ఆ కార్యక్రమానికి సంబంధించిన గోడప్రతులను వారు ఆవిష్కరించారు. 9న ఉట్నూరులో భారీ ర్యాలీ నిర్వహించి అనంతరం బహిరంగ సభను ఏర్పాటు చేస్తామన్నారు. ఆదివాసీలు అధిక సంఖ్యలో హాజరై సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వన్య ప్రాణి బోర్డు డైరెక్టర్ రాథోడ్ జనార్ధన్, సర్పంచు బొంత ఆశారెడ్డి, ఆదివాసీ దినోత్సవ నిర్వహణ కమిటీ అధ్యక్షుడు వెడ్మబొజ్జు, సంఘాల నాయకులు సిడాం శంభు, ఆత్రం తిరుపతి, పంద్రజైవంత్‌రావు, సిడాం గంగాధర్, మరపబాది రావు, మడావి ఆనంద్‌రావు, సీతారామ్, తొడసం దేవ్‌రావు, శేఖర్, పుర్కబాపురావు, ఆడే తుకారామ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని ఈనెల 9వ తేదీన నిర్వహిస్తున్నట్లు రాంజీగోండ్ సేవాసమితి జిల్లా అధ్యక్షుడు మడావిరాజు తెలిపారు. జిల్లాకేంద్రంలోని కొలాం ఆశ్రమ పాఠశాలలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా బుధవారం ఉదయం 11 గంటలకు కొలాం ఆశ్రమ పాఠశాలలో జెండా ఆవిష్కరించి ర్యాలీ నిర్వహిస్తామన్నారు. అనంతరం పిట్టలవాడలోని ఆదివాసీ కుమురంభీం భవనంలో సమావేశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమాలకు రాంజీ గోండ్ జిల్లా బాధ్యులు, ఆదివాసీ సంఘాల సభ్యులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు అధికసంఖ్యలో హాజరయి విజయవంతం చేయాలని కోరారు.

# స్వదేశీ వస్తువులనే వినియోగిద్దాం

## ఆరెస్సెస్ ప్రాంత ప్రచార ప్రముఖ్ ఆయూష్

మహబూబ్‌నగర్ : విదేశీ వస్తువులను కాకుండా అందరం స్వదేశీ వస్తువులనే వినియోగిద్దామని ఆరెస్సెస్ ప్రాంత ప్రచార ప్రముఖ్ ఆయూష్ పిలుపు నిచ్చారు. రాష్ట్రీయ స్వయం సేవక్ ఆధ్వర్యంలో మహబూబ్‌నగర్‌లోని శ్రీనివాస థియేటర్‌లో నిర్వహించిన రక్షాబంధన్ కార్యక్రమానికి ఆయూష్ ముఖ్యవక్తగా పాల్గొన్నారు. అనంతరం ఆరెస్సెస్ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. భారత సరిహద్దు భూభాగాన్ని ఆక్రమించేందుకు చైనా కుయుక్తులు పన్నుతోందని అన్నారు. భారత సైన్యంపై కవ్వింపు చర్యలకు పూనుకోవటాన్ని ప్రతి భారతీయుడు ఖండించాలని కోరారు. బ్రహ్మపుత్ర నదిపై విచ్చలవిడిగా డ్యామ్‌లు కట్టడంతో మన దేశానికి నష్టం జరుగుతోందన్నారు. ఉగ్రవాదానికి అడ్డాగా మారిన పాకిస్తాన్‌ను వెనకేసుకొస్తూ.. మావోయిస్టులకు సైతం చైనా అన్ని రకాలుగా సహకారం అందిస్తోందని ఆరోపించారు. చైనా వస్తువులు మన మార్కెట్‌లోకి రాకతో ఇక్కడి కులవృత్తులకు ముప్పు ఉందన్నారు. స్వదేశీ వస్తువుల వాడకంపై ఆరెస్సెస్ కార్యకర్తలు ప్రజల్లో చైతన్యం తీసుకరావాలని కోరారు. రాష్ట్రీయ స్వదేశి సురక్షా అభియాన్ పేరిట 15 రోజుల పాటు దేశవ్యాప్తంగా జనజాగరణ కార్యక్రమం చేపడుతున్నట్లు చెప్పారు. మరో ముఖ్యఅతిథి వెంకటయ్య మాట్లాడుతూ దేశభక్తిని పెంపొందించేది రాష్ట్రీయ స్వయం సేవక్ అని అన్నారు. కార్యక్రమంలో జిల్లా సంఘచాలక్ వసంతం వెంకటేశ్, నగర సంఘచాలక్ బుచ్చారెడ్డి, వీహెచ్‌పీ, భజరంగ్ దళ్, ఏబీవీపీ, భాజపా, వనవాసీ కల్యాణ్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# భూనిర్వాసితులకు నష్టపరిహారం అందించాలి

మర్రిగూడ : మర్రిగూడ మండలం చర్లగూడం రిజర్వాయర్ పరిధిలోని భూనిర్వాసితులకు పూర్తి స్థాయిలో నష్టపరిహారం చెల్లించిన అనంతరమే పనులు కొనసాగించాలని తెదేపా మండలాధ్యక్షుడు ఎన్.బిచ్యానాయక్, జిల్లా ప్రచార కార్యదర్శి దోమల వెంకటయ్యలు అధికారులకు విజ్ఞప్తి చేశారు.

మర్రిగూడలో వారు విలేకరులతో మాట్లాడారు. వారి వెంట ఆ పార్టీ నాయకులు మోయిన్ పాష, కృష్ణ, ఫక్రుద్దీన్, మారయ్య, మహేష్ ఉన్నారు.

# దేశ రక్షణ అందరి బాధ్యత

## మెగా రక్తదాన శిబిరంలో చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు జగదీశ్ అగర్వాల్



ఎదులాపురం : దేశ రక్షణ భారతీయులందరి బాధ్యత అని, దీనికి కుల, మతాలు లేవని చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు జగదీశ్ అగర్వాల్ అన్నారు. జావ సంస్థ ఆధ్వర్యంలో ప్రముఖ కవి ఇమ్రాన్ పిలుపు మేరకు దేశవ్యాప్తంగా ఇమ్రాన్‌సేన రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేసింది. జిల్లా కేంద్రంలోని ఉర్దూభవన్‌లో ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ఈ కార్యక్రమాన్ని ప్రారంభించటంతో పాటు ఆయన కూడా రక్తదానం చేశారు. ఆయన మాట్లాడుతూ ఈ నెల 9న నిర్వహించనున్న జనగణమన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, ఇందులో ప్రతిఒక్కరూ పాల్గొని దేశ ఐక్యతను చాటాలని పిలుపునిచ్చారు. జావ సంస్థ అధ్యక్షుడు ఫయ్యాజ్ షమా మాట్లాడుతూ భారతదేశ ముస్లింలు దేశరక్షణ కోసం, బాధితుల కోసం సదా రక్తం అందించటానికి సిద్ధంగా ఉంటారన్నారు. ముస్లిం మతపెద్దలు, మేధావులు, యువకులు సైతం రక్తదానం చేసి ఐక్యతను వెల్లడించారు. కార్యక్రమంలో ముస్లిం మతపెద్దలు మౌలానా అబ్దుల్ అలీమ్, అబ్దుల్ రహీమ్, ఆరిఫ్‌ఖాన్, శేఖ్‌షమ, అజ్జు హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# స్వార్థం వీడితేనే బాగుంటాం



ఇచ్చోడ : స్వార్థం వీడితేనే మనుషులందరం బాగుంటామని హరిభక్త పారాయణ్ నారాయణ్ మహరాజ్ అన్నారు. ఆయన ఇచ్చోడలోని విఠలేశ్వర ఆధ్యాత్మిక సత్సంగ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. జ్ఞానవంతులు, సాధు సంతుల ఆశ్రయం పొందాలన్నారు. అహంకారాన్ని వీడాలని తెలిపారు. అహంతో ఎవరు బాగు పడకపోగా అథోగతి పాలైన వారు చరిత్రలో అనేక మంది ఉన్నారని ఉదాహరణలతో భక్తులకు వివరించారు. సాత్విక లక్షణాలతోనే సద్గుణాలు అలవర్చుకోచ్చునని తెలిపారు. అహంతో చేసే ఏ పనిలోనూ విజయం కలగదన్నారు.విశ్వహిందూ పరిషత్, ఆర్ఎస్ఎస్ మండల శాఖ వారు సత్సంగంలో పాల్గొన్న భక్తజనంతో రక్షాబంధన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో సత్సంగ కమిటీ సభ్యులు, ఆర్ఎస్ఎస్ నాయకులు కేంద్రె జ్ఞానోభా మావులీ, సూర్యకాంత్‌గిత్తె, దశరథ్ గాయిక్వాడ్, శ్రీనివాస్, మిట్టపల్లి దత్తాత్రేయ, వినాయక్‌బయాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం స్పందించకుంటే ప్రత్యక్ష పోరాటం

గట్టుప్పల : ప్రభుత్వం గట్టుప్పలను మండలంగా ప్రకటించకుంటే ప్రత్యక్ష పోరాటం తప్పదని మండల సాధన కమిటీ కన్వీనర్ ఇడెం కైలాసం అన్నారు. గట్టుప్పల మండలం కోసం గ్రామంలో చేపట్టిన నిరసన దీక్షలు ఆదివారం నాటికి 300 రోజుకు చేరాయి. ఎమ్మెల్యేతో సహా ప్రజాప్రతినిధులంతా ద్వంద్వ వె%ఖరిని విడనాడకుంటే ప్రజలు తగిన బుద్ధి చెబుతారన్నారు. సర్పంచి నామని జగన్నాథం మాట్లాడుతూ మరో రెండు, మూడు రోజుల్లో ఉద్యమాన్ని ఉద్ధృతం చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు మల్లేషం, బాల్‌రెడ్డి, సత్తయ్య, రాములు, ధర్మానాయక్, రమేష్, మల్లయ్య, రవి, రాంచంద్రం, సత్తయ్య, పలువురు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తీజ్ ముగింపు వేడుక

సుజాతనగర్ : సుజాతనగర్ మండల పరిధిలోని సీతంపేట బంజరలో తీజ్ పండుగ ముగింపు వేడుకలు నిర్వహించారు. తొమ్మిది రోజులపాటు గ్రామంలోని మహిళలతో పూజలందుకున్న సంత్ సేవాలాల్ మహరాజ్, మేరామయాడి దేవుళ్లకు ముగింపు వేడుకల సందర్భంగా నిమజ్జనోత్సవం జరిపారు. కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి, కాంగ్రెస్ నాయకులు వనమా వెంకటేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే, సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి కోనేరు చిన్ని, సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా తదితరులు మాట్లాడుతూ బంజారాల పవిత్రోత్సవం తీజ్ పండుగను ప్రభుత్వం అధికార లాంఛనాలతో నిర్వహించాలన్నారు. అడుగడుగునా బంజారా సంస్కృతి ఉట్టిపడేలా తీజ్ వేడుక కనుల విందుగా ఉందని కొనియాడారు. సంయుక్త కలెక్టర్ రాంకిషన్ మాట్లాడుతూ బంజారా సోదరులకు తీజ్ శుభాకాంక్షలు తెలిపారు. బంజారా మహిళల వస్త్రధారణ దేశ వ్యాప్తంగా ప్రత్యేకంగా నిలుస్తోందన్నారు. వేడుకకు హాజరవ్వడం తనకెంతో సంతోషంగా ఉందని, ప్రభుత్వ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించేలా ప్రభుత్వానికి లేఖలు పంపుతానన్నారు. నంగారా భేరి రాష్ట్ర కార్యదర్శి గుగులోతు రాజేశ్‌నాయక్ మాట్లాడుతూ లంబాడీలు ఎక్కువగా ఉన్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో తీజ్ వేడుక అత్యంత ప్రాధాన్యం సంతరించుకుందన్నారు. రానున్న రోజుల్లో వేడుకలు ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుందనే ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన పలు నృత్యాలు ఆహుతులనలరించాయి. వైద్యులు శంకర్ నాయక్, జేతురాంనాయక్, లక్కా, హరిలాల్, రవి, శివ తదితరులు పాల్గొన్నారు.

# ఏకీకృత సర్వీసురూల్స్ సాధనే ఎస్టీయూ ధ్యేయం




ఆదిలాబాద్ అర్బన్, న్యూస్‌టుడే: ఉపాధ్యాయుల ఏకీకృత సర్వీసు నిబంధనలను సాధించడమే సంఘం లక్ష్యమని ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు చిల్క విలాస్ అన్నారు. జిల్లా కేంద్రంలోని సంఘ భవనంలో నిర్వహిం చిన జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ ఇప్పటికే సర్వీసురూల్స్‌ను రాష్ట్రపతి ఆమోదించారని, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే జీఓలను జారీ చేసి బదిలీలు, పదోన్నతుల ప్రక్రియ చేపట్టాలని పేర్కొన్నారు. ఈ విషయంలో ప్రభుత్వం జాప్యం చేయకుండా ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని సూచించారు. గిరిజన సంక్షేమశాఖలో పనిచేస్తు న్న ఉపాధ్యాయులకు సైతం సర్వీసురూల్స్ వర్తింపజేయాలని పేర్కొన్నారు. పండిత్, పీఈటీ పోస్టులను ఉన్నతీకరించి వారికి పదోన్నతులు కల్పించాలన్నారు.

కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జాదవ్ అశోక్‌కుమార్, రాష్ట్ర నేతలు బెజ్జంకి రవీంద్ర, పి.నరేందర్, జిల్లా నాయకులు ఆర్.రవీందర్, ఎన్.యాదగిరి, దీపక్, వకీల్, శ్రీనివాస్, నిర్వహణశాస్త్రి, ఆదిలాబాద్ సెక్టార్ బాధ్యులు ఎం.రాజు, సత్యనారాయణ, వివిధ మండలాల బాధ్యులు పాల్గొన్నారు.

# బయోమెట్రిక్ అమలుకు మరింత సమయం ఈ-మెయిల్ ఐడీలతో ఇబ్బందులు

ఇల్లెందు : సింగరేణిలో తొలిసారిగా బయోమెట్రిక్ విధానం అమలులో మరింత సమయం పట్టే అవకాశం ఉంది. ఉద్యోగుల హాజరు నమోదులో పారదర్శకత కోసం యాజమాన్యం ప్రవేశపెట్టిన ఈ విధానానికి ఇబ్బందులు ఎదురవుతున్నాయి. మేలో జారీ చేసిన ఆదేశాల మేరకు సింగరేణి సంస్థ ఉద్యోగుల వివరాలను నమోదు చేసే పనిలో పడింది. అయితే సింగరేణి వ్యాప్తంగా 56 వేల మంది ఉద్యోగులు పనిచేస్తున్న క్రమంలో వారి ఆధార్ సంఖ్యను అనుసంధానం చేయడంతో పాటు ప్రతి ఉద్యోగి ఈ-మెయిల్ ఐడీలను నమోదు చేసుకోవాల్సి ఉంది. ఉద్యోగులతో పాటు ఒప్పంద, పొరుగు సేవల కార్మికులకు సంబంధించిన వివరాలను సేకరిస్తోంది. సింగరేణిలో చాలా మంది ఉద్యోగులు నిరక్షరాస్యుల కాగవడంతో ఈ-మెయిల్ ఐడీ సమస్య తీవ్రంగా ఉంది. దీంతో ఉద్యోగుల వివరాలను ఇప్పటివరకు పూర్తి స్థాయిలో నమోదు చేయలేకపోతుంది. దాదాపుగా 80శాతం మందికి సంబంధించిన మెయిల్ ఐడీతో పాటు ఆధార్ అనుసంధాన ప్రక్రియను పూర్తి చేసింది. ఇంకా మిగిలిన ఉద్యోగుల వివరాలను నమోదు చేయడంలో సమయం పట్టే అవకాశాలున్నాయి. ఇదంతా పూర్తయ్యాక ముందుగా కార్మిక సంఘాలతో సమావేశాలు నిర్వహించి, కార్మికులకు అవగాహన కల్పించనున్నారు.

సింగరేణిలో చాలా మందికి ఈ-మెయిల్ ఐడీలు లేకపోవడంతో ఇబ్బందులు తలెత్తుతున్నా నేపథ్యంలో ఈ ప్రక్రియ పూర్తికావడానికి మరో రెండు నెలల కాలం పట్టే అవకాశాలున్నాయని తెలుస్తోంది. అయితే ఇటీవల ఆదాయపు పన్ను శాఖ రిటర్న్ కోసం తప్పనిసరిగా మెయిల్ ఐడీతో అవసరం ఉండటంతో తాత్కాలికంగా దాన్ని సృష్టించుకున్నా కార్మికులకు ఇందుకు సంబంధించిన వివరాలపై అవగాహన లేకుండా పోయింది. కేవలం ఏదాదికి ఒకసారి మాత్రమే ఉద్యోగులకు ఆదాయపు పన్ను రిటర్న్ సమయంలో దీని అవసరం ఉంటుంది.

సింగరేణిలో ఇప్పటి వరకు కేవలం మాన్యువల్‌గా హాజరు శాతం నమోదు చేసుకుంటున్నారు. దీని వల్ల అవకతవకలు జరుగుతున్నట్లు గుర్తించిన యాజమాన్యం పారదర్శకత కోసం బయోమెట్రిక్ విధానం ద్వారా హాజరు నమోదు కార్యక్రమం ప్రవేశపెట్టేందుకు నిర్ణయం తీసుకుంది. అయితే ప్రస్తుతం ఉన్న ఇబ్బందుల దృష్ట్యా ఈ కార్యక్రమం ప్రారంభించేందుకు మరో రెండు నెలల సమయం పట్టే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. సింగరేణి యాజమాన్యం ఏడాది కిందట కొత్తగూడెం కార్పొరేట్ కార్యాలయంలో, ఇటీవల ఇల్లెందు జీఎం కార్యాలయంలో ప్రయోగత్మకంగా ప్రవేశపెట్టి ఈ విధానం విజయవంతమైంది. ప్రస్తుతం బయోమెట్రిక్ విధానం ద్వారానే ఉద్యోగులు, అధికారుల హాజరు శాతం కొనసాగుతుంది.

# అవగాహనతోనే ఆరోగ్యాన్ని కాపాడుకోగలం

కొత్తగూడెం : అవగాహన, జాగ్రత్తలతో ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని సీనియర్ సివిల్ జడ్జి జమలేశ్వరరావు అన్నారు. కొత్తగూడెం రోటరీ క్లబ్‌లో ఎముకల దృఢత్వ పరీక్షల ఉచిత వైద్య శిబిరం ముగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు.

కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సీనియర్ సివిల్ జడ్జి మాట్లాడుతూ ప్రారంభ దశలోనే రోగాలను గుర్తించగలిగితే ప్రాణాలు నిలబెట్టడం సులభమవుతుందని, వైద్యానికి అయ్యే ఖర్చు కూడా తగ్గుతుందన్నారు.

సమాజ సేవ కార్యక్రమాలను నిర్వహిస్తున్న రోటరీ క్లబ్ బాధ్యులను అభినందించారు. పట్టణ వైద్యులు డా.విజేందర్‌రావు మాట్లాడుతూ ఏటా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం ద్వారా ముందస్తుగానే ప్రమాదాలను గుర్తించవచ్చని, ఎముకల దృఢత్వ పరీక్ష ద్వారా ఆస్టిమో పొరాసిస్ అనే వ్యాధి రాకుండా కాపాడుకోవచ్చన్నారు. శిబిరంలో సుమారు 2వేల మందికి మేయర్ ఆర్గానిక్ ప్రవేట్ లిమిటెడ్ వారి సహకారంతో పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు.

రోటరీ జిల్లా గవర్నర్ జె.అబ్రహం, క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు రామకోటేశ్వరరావు, రామినేని చలపతిరావు, సీనియర్ రోటేరియన్లు పాపన్న, సత్యనారాయణ, డా.చంద్రమోహన్ పాల్గొన్నారు.

# సాగునీటి గురించి ఏ పార్టీ పట్టించుకోవడం లేదు


## రాజకీయ ఐకాస జిల్లా ఛైర్మన్ రాజేందర్‌రెడ్డి



వీరన్నపేట : మహబూబ్‌గర్ ఉమ్మడి జిల్లాలో సాగునీటికి సంబంధించి ఏ పార్టీ నాయకులు పట్టించుకోవడం లేదని రాజకీయ ఐకాస ఛైర్మన్ రాజేందర్‌రెడ్డి ఆరోపించారు. టీఎన్జీవోస్ భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అధికార పార్టీ నాయకులు ముఖ్యమంత్రి కేసీఆర్ చెప్పినట్లు వింటున్నారని, ఇతర పార్టీల నాయకులు సైతం ప్రశ్నించడం లేదని అన్నారు. ప్రభుత్వం విశ్రాంత ఇంజినీర్ శ్యాంసుందర్‌రెడ్డి చెప్పినట్లు ముందుకు వెళ్తోందని విమర్శించారు. ప్రస్తుతం కృష్ణానది జలాలను నల్గొండ జిల్లానే అధికంగా వినియోగించుకుంటోందని, దీనికి అదనంగా డిండి ద్వారా మళ్లీ నల్గొండకు నీరు తరలించేందుకు కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. ఫ్లోరైడ్ బాధితులు, ప్రజలకు తాగునీరు అందించేందుకు తీసుకెళ్తున్నట్లు నాయకులు చెబుతున్నదానిలో వాస్తవం లేదన్నారు. కేవలం ఫార్మ కంపెనీలు, సిమెంట్ ఫ్యాక్టరీలకు నీరు అందించేందుకే డిండి ద్వారా నీటిని తీసుకెళున్నారన్నారు. కేవలం 0.5 టీఎంసీల నీటిని మాత్రమే తీసుకెళున్నామని మొదట చెప్పిన ప్రభుత్వం తర్వాత 0.75 టీఎంసీలు తీసుకెళ్లేందుకు నిర్ణయం తీసుకుందని, ఆందోళనలు చేపడుతుండటంతో మళ్లీ వెనక్కి తగ్గి 0.5 టీఎంసీలను మాత్రమే తీసుకెళ్తామని చెబుతున్నారని అన్నారు. రైతులకు పరిహారం చెల్లింపుల్లో కూడా ప్రభుత్వం నిర్లక్ష్యం చూపిస్తుందని అన్నారు. మల్లన్నసాగర్ వద్ద రైతులకు రూ.12 లక్షలు ఇస్తున్న ప్రభుత్వం, పాలమూరు ఎత్తిపోతల ముంపు బాధితులకు మాత్రం రూ.5 లక్షలు, రూ.6 లక్షలకు మించి ఇవ్వడం లేదన్నారు. కేవలం 2013 భూ సేకరణ చట్టం ప్రకారం మాత్రమే పరిహారం చెల్లింపుతో పాటు ఉద్యోగాలు కల్పించాలని కోరారు. పాలమూరు అధ్యయన వేదిక జిల్లా కన్వీనర్ రాఘవాచారి మాట్లాడుతూ.. పార్టీలు, ప్రజా సంఘాలను ఏకం చేసి డిండికి వ్యతిరేకంగా పోరాటం చేస్తామన్నారు. సమావేశంలో ఐకాస జిల్లా కన్వీనర్ చంద్రానాయక్, సమన్వయకర్త ప్రభాకర్, సహ ఛైర్మన్‌లు బాలకిషన్, మంత్రి నర్సింహ, సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

# జలపాతం వద్ద సౌకర్యాల కల్పనపై దృష్టి

## పగోడాల నిర్మాణ స్థలాన్ని పరిశీలించిన సీఎఫ్, డీఎఫ్‌వో



వాజేడు : తెలంగాణ రాష్ట్రంలోనే ప్రముఖ పర్యాటక కేంద్రంగా పేరొందిన బొగత జలపాతంలో పర్యాటకులకు సౌకర్యాల కల్పించేందుకు అటవీశాఖ సీఎఫ్ ఎంజే అక్బర్, డీఎఫ్‌వో రవికిరణ్ లోటస్ కన్సల్టెంట్‌తో కలిసి జలపాతాన్ని పరిశీలించారు. ఆహ్లాదం పొందేందుకు వస్తున్న పర్యాటకులకు మెరుగైన సౌకర్యాలను ఎలా కల్పించాలనే విషయాలపై చర్చించారు. జలపాతం సందర్శనకు ఇప్పుడే ప్రతిరోజూ 3 వేల మంది పర్యాటకులు వస్తున్నారని, రాబోయే రోజుల్లో పది వేలకు తగ్గకుండా పర్యాటకులు వచ్చేందుకు అవకాశం ఉందని అన్నారు. పర్యాటకుల తాకిడిని ఆధారం చేసుకుని సందర్శకులకు మెరుగైన సౌకర్యాలను కల్పించాలని సూచించారు. బొగత జలపాతం పరిసరాలలో జీప్లస్‌టూ పద్ధతిలో పగోడాలను నిర్మించి జలపాతం ప్రదేశాన్ని సుందరంగా తీర్చిదిద్దాలనే ఆలోచనలకు ప్రతిరూపంగా ప్రణాళికలను రూపొందించాలని కన్సల్టెంట్ శ్రీనివాస్‌కు సూచించారు.

జలపాతం సమీపానికి పర్యాటకులు వెళ్లకుండా రాతికట్ట రహదారి వరకు వరద నీరు నిలిచేలా ఉండాలనీ, ఇక్కడి నుంచే జలపాతాన్ని తిలకిస్తూ పర్యాటకులు స్నానాలు చేసేలా ప్రణాళికలు తయారు చేయాలని సూచించారు. పర్యాటకులు ఉల్లాసంగా గడిపేందుకు అవసరమైన అన్నిరకాల సౌకర్యాలను కల్పించేలా డిజైన్‌ను రూపొందించాలని సూచించారు. జలపాతం సందర్శన, కార్తీక మాసంలో వన భోజనాలు చేసేందుకు వచ్చే పర్యాటకులకు అనువుగా వంటలు తయారు చేసుకుని భోజనాలను చేసేవిధంగా కార్తీక వనాన్ని ఏర్పాటు చేయాలని అన్నారు. జలపాతం పరిశీలనలో ఎఫ్‌డీవో వజ్రారెడ్డి, అటవీ క్షేత్రాధికారి శంకర్, ఎఫ్ఎస్వో నాగరాజు, లోటస్ కన్సల్టెంట్ శ్రీనివాస్, ఎఫ్‌బీవో కేవల్‌రామ్, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.




# మచ్చల నివారణకు



ప్రపంచంలో ప్రతి ఒక్క మహిళ కూడా హీరోయిన్ లాగా ఉండాలనే అనుకుంటుంది. కానీ ఎక్కడా? ఆ అందం అందరికి రాదు కదా. అలా అందంగా కనపడాలని మొహంపై ఎక్కువగా క్రీమ్స్ రాయడం వలన మొదట్లో బాగున్నా, పోను పోను మొహంపై అక్కడక్కడ నల్లని మచ్చలు ఏర్పడుతుంటాయి. ఈ మచ్చలను గిచ్చేసి, గోకేసి మొహాన్ని మరింత చెత్తగా చేసుకోకుండా, వంటింట్లోనే ఉండే వస్తువులతో మచ్చలను తొలగించేసి, మొహాన్ని కాంతివంతంగా చేసుకోవడంలో కొన్ని పద్ధతులు... అలోవేరా(కలబంద)ను వాడటం వలన మీ చర్మంపై ఉం డే మొటిమలు మచ్చలు పోయి, మొహం కాంతివంతంగా కనిపిస్తుంది. వెల్లుల్లిలో ఎక్కువ ఘాటుదనంతో పాటు, సల్ఫర్ కూడా ఉండడం వలన చర్మంపై ఉండే నల్లని మచ్చలకు విరుగుడుగా పని చేసి, ముఖాన్ని అందంగా మెరిసేలా చేస్తుంది. ఏ కాలంలో అయిన వాడె ఏకె%క వస్తువు తేనే. ఈ తేనే వలన చర్మం, జుట్టు వంటి వాటికే కాక మొహాన్ని కూడా కాంతివంతంగా తయారుచేస్తుంది. నిమ్మరసం జిడ్డును కోరికేస్తుంది. దీనివల్ల మొహం పైన ఉండే జిడ్డు మరి యు నల్లని మచ్చలను తొలగించేసి మంచి రంగును అందిస్తుంది. ఆలుగాడ్డను బాగా దంచితే వచ్చే రసాన్ని నల్లటి మచ్చలపై పూసి మర్దనా చేయడం వలన నల్లటి మచ్చలు కనిపించకుండ పోతాయి. ఉల్లిపాయలను బాగా దంచి, ఆపేస్ట్‌ను నల్లమచ్చలపై రాస్తేమచ్చలు పోయి, మొహం మెరిసిపోతుంది. ముఖంలో కణాలు పోయి మృదువు, కాంతివంతంగా ఉండటానికి

మృదువుకణాలు పోయి మృదువు,కాంతివంతంగా ఉండటానికి పాలు తీసు కుని అందులో చిటికెడు పసుపు, రెండు చెంచాల గంధం పొడి కలిపి మిశ్రమం లా చేసుకోవాలి. ఈ మిశ్రమాన్ని ముఖానికి రాసుకుంటే మృతకణాలు తొలగి పోయి మృదువుగా ఉంటుంది. పావు చెంచా పాల పొడిలో కొద్దిగా తేనె కలిపి ముఖానికి మర్దన చేయాలి. పది నిమషాల య్యాక చల్లటి నీళ్ళతో కడిగి ముఖా నికి మాయిశ్చరె%జర్ రాసుకుంటే చర్మం కాంతివంతంగా మారుతుంది. కమలా ఫలం తొలును ఎండబెట్టి పొడిచేసి అందులోతగినంత పెరుగు కలిపి మిశ్రమం లా తయారు చేసి ముఖం, మెడకు పూట వేసి పావుగంటయ్యాక కడిగేస్తే మేను నిగారింపు సొంతం.

# మతిమరుపు మాయం

చాలా తలనొప్పిగా ఉంది. అలా క్యాంటీన్ కెళ్లి ఓకప్పు కాఫీ తాగొద్దాం రా... అంటు తన స్నేహితురాలిని పిలిచింది రమ్య. నిజమే మరి పని ఎక్కువగా ఉన్నప్పుడో లేదా చిరాకుగా ఉన్నప్పుడో కప్పు కాఫీ తాగితే ఆ హాయే వేరంటారు కాఫీ ప్రియులు. మరలాంటి కాఫీలో ఉండే కెఫిన్, కాఫీ ప్రియులందరి హృదయాలను దోచుకుంటూ మనిషిలో ఎన్నో రుగ్మతలను దూరం చేయడంలో తన వంతు పాత్రను పోషిస్తుందని నిపుణులంటున్నారు.

ముఖ్యంగా ప్రతిరోజూ మూడు కప్పులకంటే కాఫీ తాగే మహిళల్లో వయసు పెరిగే కొంది వచ్చే మతిమరుపును రాకుండా చేస్తుందని ఇటీవల జరిగినన పరిశోధనలో తేలింది.

క్రమం తప్పకుండా కాఫీ తాగే మహిళల్లో మంచి ఫలితాలుంటాయని పరిశోధకులు అంటున్నారు. ఎవరె%తే రోజుకు మూడు కప్పులు కాఫీ తాగుతారో వారు విన్న లేదా మాట్లాడిన మాటలకంటే చూసిన దృశ్యాలను ఎక్కువ కాలం గుర్తుంచుకుంటారు.

కెఫిన్ ఉత్సాహాన్ని, చలాకీతనాన్ని కలిగించే ఔషధంగా పనిచేస్తుంది. ఇంటర్వ్యూకు వెళ్ళే అరగంట ముందు అమ్మ ఇచ్చే ఓ కప్పు కాఫీని తాగితే ఎన్నో సత్ఫలితాలను కలుగజేస్తుందంటున్నారు. త్వరగా స్పందించే గుణాన్ని, ఆలోచింపజేసే సామర్థ్యాన్ని, కాఫీ పెంపొందిస్తుందట. అంతేకాదు, నిస్సత్తువను మాయం చేసి దాని స్థానే ఎంతో ఉత్సాహాన్ని కలుగజేస్తుంది.

తలనొప్పి, మె%గ్రెయిన్ నుంచి ఉపశమనాన్ని కలిగించే మెడిసిన్‌గా కూడా కెఫిన్ పనిచేస్తుంది. ఒక కప్పు కాఫీని సేవించడం ద్వారా ఒక డోసు ఆస్ప్రిన్ మాత్రలను తీసుకున్న దానితో సమానం.

కాఫీని సేవిస్తే అస్తమా రోగులకు ఎంతో ఉపశమనం కలుగుతుందంటున్నారు.

ఉదయం ఒక కప్పు కాఫీ తాగితే శ్వాస



తీసుకోవడంలో ఎటువంటి ఇబ్బంది కలగదని నిపుణులంటున్నారు.దంత సమస్యలు రాకుండా నియంత్రిస్తుంది. కాఫీ విత్తనాలు, తేయాకులో ఉండే సుగుణాలు దంతాలపై బ్యాక్టీరియా చేరకుండా కాపాడుతుంది.

# మొక్కజొన్నతో మరింత ఆరోగ్యం



వర్షాకాలంలో చలిచలిగా ఉన్నపుడు వేడివేడి మొక్కజోన్న కంకితో ఎంత ఉల్లాసంగా తినేస్తామో.. అలాంటి మొక్కజొన్న గింజలు తినటం ఆరోగ్యానికి ఎంతోమేలు చేస్తుంది. దీనిని సాధార ణంగా జొన్నలని కూడా అంటారు. ఈ మొక్కజొన్న గింజలను వివిధ రకాలుగా వండుతారు. కండెలుగా వున్నప్పుడే వాటిని తీపివిగా తినేయ వచ్చు. లేదా వాటికి మసాలాలు, కారాలు కూడా తగిలించి తింటారు. గ్రేవీలో వేసి ఫ్రైడ్‌రె%స్‌తో కలిపి తినవచ్చు. లేదా ఉల్లిపాయ, పచ్చి మిర్చీ వంటి వాటితో కూడా చేర్చి సాయంకాలం వేళ మంచి చిరుతిండిగా తినేయవచ్చు. మొక్కజొన్న కండెలను సాధారణంగా మనం నిప్పులపై వేడిచేసి బాగా కాలిన తర్వాత తింటాం. లేదా కాల్చిన మొక్కజొన్న కండెలకు వివిధ కారాలు, ఉప్పులు రాసికూడా తినేస్తాం. మొక్కజొన్న తినటం రుచే కాదు, అనేక ఆరోగ్య ప్రయోజనాలను కూడా పొందవచ్చు.

**మొక్కజొన్న కండెలలోని ఆరోగ్య ప్రయోజనాలు:**

జీర్ణక్రియను పెంపొందిస్తుంది. మొక్కజొన్నలో పీచు పుష్కలంగా ఉంటుంది. అది జీర్ణక్రియకు బాగా పనిచేస్తుంది.ఆహారంలో పీచు వుంటే అది మలబద్ధకం, మొలలు వంటి వ్యాధులు రాకుండా కాపాడుతుంది. పేగు కేన్సర్ అరికడుతుంది.తమొక్కజొన్నలో కావలసినన్ని లవణాలు లేదా మినరల్స్ వుంటాయి. పసుపురంగులో వుండే ఈ చిన్న గింజలలో మినరల్స్ అధికం. మెగ్నీషియం, ఐరన్, కాపర్, ఫాస్ఫరస్ వంటివి కూడా వీటిలో వుండి ఎముకలు గట్టిపడేలా చేస్తాయి. మీ ఎముకల విరుగుట అరికట్టటమేకాక, మీరు పెద్దవారయ్యే కొద్ది కిడ్నీలను కూడా ఆరోగ్యంగా వుంచుతాయి. చర్మ సంరక్షణ-మొక్కజొన్నలో యాంటీ ఆక్సిడెంట్లు వుంటాయి. ఇవి చర్మాన్ని కాంతివంతంగా వుంచి ఎప్పటికి చిన్నవారుగా కనపడేలా చేస్తాయి. మొక్కజొన్న గింజలు తినటమే కాక, ఈ విత్తనాల నూనె కనుక చర్మానికి రాస్తే, దీనిలో వుండే లినోలె యాసిడ్ చర్మమంటలను, లేదా ర్యాష్‌లను కూడా తగ్గిస్తుంది. రక్తహీనతను అరికడతాయి. రక్తహీనత అంటే మీలోని ఎర్ర రక్తకణాల సంఖ్య ఐరన్ లేకపోవటం వలన గణనీయంగా పడిపోతుంది. మరి మీరు తినే స్వీట్ మొక్కజొన్న విటమిన్ మరియు ఫోలిక్ యాసిడ్‌లు కలిగి మీలో రక్తహీనత లేకుండా చేస్తుంది. కొల్లెస్టరాల్ నివారణ చేస్తాయి. శరీరంలో లివర్ కొలెస్టరాల్‌ను తయారు చేస్తుంది. రెండు రకాల కొలెస్టరాల్ తయారవుతుంది. అవి హెచ్‌డిఎల్ మరియు చెడు కొలెస్టరాల్ అయిన ఎల్‌డిఎల్. నేటి రోజులలో కొవ్వు అధికంగా ఉండే ఆహారాలు చెడు కొలెస్టరాల్‌ని పెంచి గుండెను బలహీనం చేసి గుండె సంబంధిత వ్యాధులు కలిగిస్తున్నాయి. తీపి మొక్కజొన్నలో ఉండే విటమిన్ సి, కేరోటియాయిడ్లు మరియు మయో ప్లేవినాయిడ్లు మీ గుండెను చెడు కొలెస్టరాల్ నుండి కాపాడుతాయి. శరీరంలో రక్తప్రసరణ అధికం చేస్తాయి. తగర్భవతులకు ఈ ఆహారం ప్రధానం-గర్భవతి మహిళలు తమ ఆహారంలో మొక్కజొన్న తప్పక కలిగి ఉండాలి. దీనిలో వుండే ఫోలిక్ యాసిడ్ గర్భవతి మహిళలకు మంచి ప్రయోజనం చేకూరుస్తుంది. కాళ్ళు చేతులు, వారికి వాపురాకుండా చేస్తాయి. ఫోలిక్ యాసిడ్ తగ్గితే అది బేబీ బరువును తక్కువ చేస్తుంది. కనుక మొక్కజొన్న తింటే, తల్లికి, బిడ్డకు కూడా ప్రయోజనమే.కనుక మీ ఆహారంలో తగినంత మొక్కజొన్న ఆహారం చేర్చి తినండి. దానివలన వచ్చే వివిధ ఆరోగ్య ప్రయోజనాలను పొందండి. వివిధ రోగాలను తగ్గించుకోండి. ఆరోగ్యంగా ఉండండి.

# చిన్నారుల్లో చెవుడుకు కారణాలు



కొందరిలో పుట్టుకతోనే, తల్లి గర్భంలో ఉన్నప్పుడు వాడిన మందులు, ఇన్‌ఫెక్షన్లు, పిండం అభివృఎద్ధి చెందడంలో మార్పులు రావడం లాంటి కారణాల వల్ల లోపాలతో పుట్టవచ్చు. రుబెల్లా, టాక్సోప్లాస్మోసిస్, సైటోమెగాలో వైరస్, సిఫిలిస్ (తల్లిదండ్రుల ద్వారా సంక్రమించే వ్యాధి), హెర్పిస్ సింప్లెక్స్, గవదబిళ్లలు, తట్టు, మెదడువాపు లాంటి ఇన్‌ఫెక్షన్లు వచ్చినప్పుడు చిన్నారుల్లో చెవుడుకు కారణమవుతాయి. ఇంకా మరికొన్ని కారణాలు తెలుసుకుందామా..

- స్ట్రెప్టోమైసిన్, ఫ్రూసిమైడ్, జెంటామైసిన్ లాంటి మందులు,
- రేడియేషన్, అల్ట్రాసౌండ్ లాంటి పరీక్షలు, ప్రసవ సమయంలో హైపోక్సియా, హైపర్‌బిలిరూబినిమియా (తల్లిదండ్రుల రక్తం సరిపడని కారణంగా వచ్చే వ్యాధి), -అతితక్కువ బరువుతో (15 వందల గ్రాముల కన్నా తక్కువ) పుట్టడం,
- తల, మెడ, చెవి సరిగ్గా ఉండాల్సిన రీతిలో లేనప్పుడు,
- కుటుంబంలో ఎవరికె%నా చెవుడు ఉండటం ,
- డౌన్స్ సిండ్రోమ్, మార్‌ఫాన్స్ సిండ్రోమ్, గోల్డెన్ హార్స్ సిండ్రోమ్, పియరీ రాబిన్స్ సిండ్రోమ్ లాంటి జన్యుసంబంధ వ్యాధులు చెవుడుకు కారణమవుతాయి.
- ఆస్టియోజెనిసిస్ ఇంపర్‌ఫెక్టా, ఆస్టియోస్క్లోరోసిస్ లాంటి ఎముకల వ్యాధి వల్ల చెవిలోని ఎముకల గొలుసులో కంపనాలు ఏర్పడవు. దానివల్ల శబ్దం లోపలి చెవికి చేరదు.
- సెక్రిటరీ డైటిస్ మీడియా వల్ల మధ్యచెవిలో నీరు లేదా జిగురు లాంటి పదార్థం చేరుతుంది. శబ్ద ప్రకంపనాలు లోపలి చెవికి అందక సరిగ్గా వినపడదు.
- వెలుపలి చెవి లేదా మధ్యచెవిలో గానీ ఇన్‌ఫెక్షన్ వల్ల చీము చేరి రంధం ఏర్పడుతుంది. తద్వారా వినికిడి శక్తి దెబ్బతింటుంది.
- చెవికి దెబ్బలు తగిలినప్పుడు సాధారణంగా కర్ణభేరి పగిలిపోవడమో, ఎముకల గొలుసు అస్తవ్యస్తం కావడమో జరుగుతుంది. తల ఎముకలు చిట్లిపోవచ్చు. ఇలాంటప్పుడు వినికిడి పోతుంది.
- గింజలు, పూసలు, పుల్లల లాంటివి పిల్లలు తెలియక చెవిలో పెట్టుకుంటుంటారు. దీనివల్ల కూడా వినికిడి పోయే ప్రమాదం ఉంది.

పరిష్కారాలు:

వెలుపలి చెవి పూర్తిగా లేని పిల్లల్లో మధ్యచెవి, లోపలి చెవి సరిగ్గా పనిచేస్తుందో లేదో ముందు పరిశీలిస్తారు. అవి బాగానే ఉంటే ప్లాస్టిక్ సర్జన్, ఇఎన్‌టి సర్జన్ కలిసి బయటిచెవిని, చెవినాళాన్ని కృఎత్రిమ పదార్థాలతో గానీ, శరీరంలోని ఇతర పదార్థాలతో గానీ రూపొందించి శబ్దం మధ్యచెవికి అందేవిధంగా చేస్తారు. తద్వారా వినగలుగుతారు. చెవిలో పెట్టుకునే గింజలు, పూసలు, పిన్నులు, దూది, స్పాంజి, పెన్సిల్ ముక్కలు, లేదా కీటకాలు చేరడం వల్ల వినికిడి తగ్గిపోతు ముందుగా కర్ణభేరికి అపాయం కలుగకుండా వాటిని బయటకు తీస్తారు. ఇలాంటప్పుడు ఏమాత్రం అజాక్షిగత్తగా ఉన్నా వినికిడి శక్తి మొత్తం పోవచ్చు. చెవిలో ఇన్‌ఫెక్షన్లు చేరినప్పుడు సకాలంలో మందులు వేయడం, డ్రెస్సింగ్ చేయడం జరగాలి.

కొన్నిసార్లు చెవిలో అదనంగా కండరాలు పెరుగుతాయి. వీటిని మైక్రోసర్జరీ ద్వారా తొలగిస్తే వినకిడి శక్తి వస్తుంది. ఆటోస్క్లోరోసిస్ లాంటి వ్యాధి వల్ల చెవిలోని ఎముకలు బిగుసుకుపోయినప్పుడు, చెవిలో రంధం పడినప్పుడు కూడా మైక్రోసర్జరీ అవసరం అవుతుంది. మధ్యచెవిలో నీరు చేరితే (సెక్షికిటరీ ఓటైటిస్ మీడియా) ఆ ద్రవాన్ని కర్ణభేరి ఆపరేషన్ ద్వారా బయటకు తీసేస్తారు. ఆపరేషన్ తరువాత మళ్లీ నీరు చేరే అవకాశం ఉంటుంది కాబట్టి కొంతకాలం వరకు కర్ణభేరిలో ఒకరకమైన బటన్‌ను ఉంచుతారు.

దీనివల్ల మధ్యచెవిలో తయారయ్యే ద్రవం బయటకు వెళ్లిపోతుంది. దీన్ని మెరింగాటమీ, గ్రొమెట్ ఆపరేషన్ అంటారు. కొన్నిసార్లు ఈ సర్జరీ చేసినా చెవిలో ద్రవం తగ్గకపోవచ్చు. ఇలాంటప్పుడు ఆ కారణాన్ని పరీక్షించి తదనుగుణమైన చికిత్స అందించాలి.

మధ్యచెవిలో ద్రవం ఏర్పడటానికి యూస్టేషియన్ నాళానికి సంబంధించిన వ్యాధులు, ఎడినాయిడ్స్, ముక్కు వెనకాల ఉండే టాన్సిల్స్ లాంటి కండరాలు, సైనసైటిస్, టాన్సిల్స్,క్లఫ్ పాలెట్ మొదలైనవి ముఖ్యమైన కారణాలు. వీటన్నింటినీ సర్జరీ ద్వారా సరిచేయవచ్చు.

# చిన్నారుల్లో డిప్రెషన్

ఒకే ఇంట్లో ఉండే ఇద్దరు పిల్లల్లో ఒకరిని ఒకలా, మరొకరిని ఇంకోలా చూస్తే వారిలో ఆత్మ న్యూనతా భావం పెరుగుతుందని పరిశోధకులు అంటున్నారు. ముఖ్యంగా చిన్నతనంలో పిల్లల మధ్య వారి తెలివితేటల విషయంలో ఉన్న తేడా పట్ల తల్లిదండ్రులు ఎంత సమతూ కంతో వ్యవహరిస్తే అంత మంచిది. ఇలా వారి మధ్య ఉండే తేడాలను పదేపదే ప్రస్తావించి వారిపై మానసిక ఒత్తిడి తెస్తే మాత్రం ఆ భావన ఆ పిల్లల్లో పెరిగి తామెం దుకూ పనికిరామన్న ఆత్మ న్యూనతకు దారి తీస్తాయి. ఈ బీజాలను నాటేది వేరెవరో కాదు...స్వయానా తల్లిదండ్రులే. దాని వల్ల పిల్లలు పెద్దయ్యాక వారి మధ్య ప్రేమానురాగాలు పెంపొందడానికి బదులుగా ఈర్ష్య, అసూయలు వెల్లువెత్తుతాయి. ఇదే ఆత్మన్యూనతా భావంగా స్థిరపడుతుంది. ఈ ఆత్మన్యూనతా భావం అనేది ఒక వ్యక్తి జీవితంలో వారి చిన్నతనంలోనే తల్లిదండ్రులు ఇతర పెద్దల అజాగ్రత్తవల్ల, బాఎధ్యతా రహితమైన వ్యాఖ్యల వల్ల వారి మస్తిష్కంలో నాట బడ తాయి. దాని ప్రభావం మనిషి వ్యక్తిత్వాన్ని దెబ్బతీసిగాని వదలదు. పెద్దలు పిల్లలను తోటి పిల్లలతో పోల్చి మాట్లాడడం లాంటి పొరపాటు చేస్తుంటారు. ఆ మాటలకు ఆ లేత హృదయాలు ఎంతగా గాయ పడతాయో చెప్ప లేము.

ఇక ఆడపిల్లలైతే రూపలావణ్యాలతో అక్కతో, చెల్లితో పోల్చి వారు బాధపడేలా చేస్తారు. రంగులో ఆ పిల్లలను పోల్చి బాల్యం లోనే నల్ల పిల్ల అని ముద్ర వేస్తారు. పొట్టివారైతే పొట్టిపిల్ల అని అంటూ ఆ భావన వారిలో కలిగేలా చేస్తారు. ఇలాంటి మాటల వల్ల ఆ పిల్లల్లో ఆత్మన్యూనతాభావం క్రమంగా పెరిగి బాధను ఎవరికీ చెపలేక తమలో తామే కుంగిపోతుంటారు.

# కర్లింగ్ హెయిర్ సాఫ్ట్ గా...



కర్లి హెయిర్(రింగుల జుట్టు)ఎల్లప్పుడూ ట్రెండీగా ఫాషన్‌గా కనబడుతుంది. మీకు తక్కువ జుట్టు ఉన్నట్లైతే లేదా మీ జుట్టు లిప్ ఉంటే, వాటిని కర్ల్ చేయడానికి కొంత వాల్యూమ్‌ను జోడించాల్సిన అవసరం ఉంది. మీ రింగుల జుట్టుకు సరైన జాగ్రత ఇస్తే కానీ, ఈ రింగు జుట్టు ఆకర్షనీయంగా ఉంటుంది. కర్లింగ్ హెయిర్‌కు సాధారణంగా హీట్ ట్రీట్మెంట్, డ్రైయర్స్ రోలర్స్‌ను ఉపయోగించడం వల్ల జుట్టు రాలడం లేదా జుట్టు ఎండిపోవడానికి లేదా పొడిబారడానికి దారి తీస్తుంది. రింగు రింగుల జుట్టు సాధారణంగా ఉండే జుట్టుకంటే పెళుసుగా ఉండటమేగాకుండా, పొడి పొడిగా ఉంటుంది. అదే విధంగా సాధారణ జుట్టుకంటే రింగుల జుట్టు వాతావరణ పరిస్థితులకు వెంటనే ప్రభావితం అవుతుంది. కాబట్టి రింగుల జుట్టు ఉన్నవారు ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకోవాల్సి ఉంటుంది. కర్లింగ్ హెయిర్‌కు కెమికల్స్‌లో క్వాలీటీ హెయిర్ ప్రొడక్ట్స్ ఉపయోగించడం వల్ల మీ జుట్టుకు హాని కలిగించే ప్రభావం ఎక్కువ. కఠినమైన రసాయనాలు వేడి చుండ్రుకు, జుట్టు చికాకు ఇతర చర్మ సమస్యలకు కారణమవుతుంది. అందుకోసం ఇక్కడ మీ కర్లింగ్ హెయిర్ మృదువెన మెరిసి ఉంచేందుకు మీ కోసం కొన్ని సులభంగా చిట్కాలు అందిస్తున్నాం. పరిశీలించండి...

**షాంపుతో షవర్ బాత్:**

షాంపుతో వారానికోసారైనా తప్పకుండా తల స్నానం చేయాలి. దానివల్ల జిడ్డులేకుండా ఉంటుంది. మాయిశ్చరైజింగ్ షాంపు అయితే జుట్టుని పొడిగా ఉంచడానికి తోడ్పడుతుంది. వారంలో వీలయినన్ని సార్లు షాంపుతో తలస్నానం చేసినా జుట్టు జిడ్డులేకుండా ఆరోగ్యంగా కనిపిస్తుంది. షాంపూ వాడని రోజుల్లో జుట్టుని వేడినీటితో కడగాలి. దీనివల్ల పోషణ ఇచ్చే సహజనూనె పదార్థాలు కోల్పోకుండా జట్టు ఆరోగ్యంగా కనిపిస్తుంది.

**కేశాలు తేమగా ఉన్నప్పుడు హెయిర్ స్టైల్:**

తలస్నానం తర్వాత, తలలోని నీటిని మొత్తాన్ని పిండేయాలి. జుట్టు తడిగా ఉన్నప్పుడే మీకు కావల్సిన హెయిర్ స్టైల్‌ను (మీకు నచ్చిన విధంగా దువ్వుకొని)తర్వాత జుట్టు ఆరనివ్వాలి. ఇది దీర్ఘకాలం అందంగా కర్లింగ్ హెయిర్ మృదువుగా ఉండటానికి జుట్టుకు సహాయం చేస్తుంది.

**క్వాలిటీ ప్రొడక్ట్స్ ఉపయోగించడం:**

నాణ్యతలేని ఉత్పత్తులు, కఠిన రసాయనాలతో తయారు చేసిన ఉత్పత్తులు కర్లింగ్ హెయిర్, తలమాడు మీద ఎక్కువ ప్రభావం చూపెడుతుంది. బలమైన రసాయనాలు దీర్ఘకాలం పాటు ఉపయోగించడం వల్ల అది మీ జుట్టుకు చాలా ప్రమాధకరంగా మారుతుంది. మరి మీ రింగుల జుట్టును మృదువుగా మరియు మెరిసేలా ఉంచుకోవాలంటే, మీ కేశాలకు నప్పే, మంచి క్వాలిటి ఉన్న హెయిర్ ప్రొడక్ట్స్‌ను మాత్రమే ఉపయోగించాలి.

**ఆపిల్ సైడర్ వెనిగర్:**

ఆపిల్ సైడర్ వెనిగర్ తలలో చర్మంపైపొర మూసివేయుండా ఉంచడానికి కర్లింగ్ హెయిర్ ను మృఎదువుగా ఉంచడానికి సహాయపడుతుంది . గోరువెచ్చని నీటిలో ఒక చెంచా ఆపిల్ సైడర్ వెనిగర్ ను వేసి, తలస్నానం చేసిన తర్వాత చివరగా ఈ నీటిని తలమీద పోసుకోవాలి. ఇది మీ కేశాలను తడుపుతూ మీ కేశాలకు కండీషనర్ గా పనిచేస్తాయి.

బేకింగ్ సోడా:

బేకింగ్ సోడాలో ఆల్కలీన్ ఉంటుంది. ఇది మీ చర్మం పైపొరను పెంచడానికి మీ కర్లింగ్ హెయిర్ మృఎదువుగా సాఫ్ట్‌గా చేయడానికి సహాయపడుతుంది . కాబట్టి ఒక టేబుల్ స్పూన్ బేకింగ్ సోడాను, మూడు చెంచా కర్లీ ఫ్రెండ్లీ కండీషనర్‌లో వేసి తలకు అప్లై చేయాలి. గోరు వెచ్చని నీటితో తలమీద పోసుకోవాలి.

ఎయిర్ డ్రై కర్ల్స్: మీ కేశాలను సహజంగా తడి ఆరబెట్టుకోవాలి. ఒక వేళ మీరు ఆతురుతలో ఉంటే, డ్రైయర్‌ను తక్కువ హీట్‌లో పెట్టి తడి ఆరుపుకోవచ్చు. వాతావరణంలో అధిక ఉష్ణోగ్రత వల్ల మీ కేశాలను పెళుసుగా లేదా కర్లింగ్ హెయిర్ రఫ్‌గా మారడం చేస్తుంది.

కాబట్టి మీ హెయిర్‌కు అతి తక్కువ వేడి వర్తింపజేస్తే మీ కర్లి హెయిర్ మరింత తేమ కలిగి ఉంటుంది.

# చిత్రభాను

# జై 'లవ'కుశ ఫస్ట్ లుక్



యంగ్ టైగర్ ఎన్టీఆర్ ప్రస్తుతం బాబీ దర్శకత్వంలో చేస్తున్న చిత్రం జై లవకుశ. నందమూరి ఆర్ట్స్ పతాకంపై కళ్యాణ్ రామ్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నాడు. ఈ చిత్రం ద్వారా ఎన్టీఆర్ తొలిసారి త్రిపాత్రాభినయం చేస్తుండగా ఒక పాత్రలో విలన్ గా, మరొక పాత్రలో లవ కుమార్ అనే ప్రభుత్వ ఉద్యోగిగా, వేరొక పాత్రలో క్లాసికల్ డ్యాన్సర్ గా కనిపించనున్నట్టు కొన్నాళ్ళుగా ప్రచారం జరుగుతుంది. ఈ వార్తల నేపథ్యంలో అభిమానులు కూడా తమ హీరోని పలు గెటప్స్ లో ఊహించుకున్నారు. అయితే చిత్ర యూనిట్ ఈ వార్తలని ఖండించింది. విలన్ పాత్రలో జూనియర్ కనిపించడం వాస్తవమే అయినప్పటికి మిగతా రెండు పాత్రలు అవాస్తవమని తేల్చింది. దీంతో ఎన్టీఆర్ మిగతా రెండు పాత్రలపై కాస్త సస్పెన్స్ నెలకొంది.

అయితే ఎన్టీఆర్ బర్త్ డే సందర్భంగా ప్రతినాయక ఛాయలున్న జై అనే పాత్రకి సంబంధించిన లుక్ విడుదల చేశారు. ఇందులో సంకెళ్ళతో కట్టివేయబడిన ఎన్టీఆర్ రౌద్రం రాజసం కలిసిన లుక్ తో చాలా పవర్ ఫుల్ గా కనిపించాడు. ఇక.. లవ కుమార్ పాత్ర కు సంబంధించిన ఫస్ట్ లుక్ ను ఇవాళ రిలజ్ చేసింది మూవీ యూనిట్. సింపుల్ అండ్ స్టైలిష్ గా యంగ్ టైగర్ ఇచ్చిన పోజు అభిమానులను తెగ ఆకట్టుకుంటున్నది. ఈ క్యారెక్టర్ పై పూర్తి అవగాహన లేనప్పటికీ.. లవ కుమార్ ఎంతో స్టైలిష్ గా ఉన్న ఈ ఫస్ట్ లుక్ చూసి లవ కుమార్ పాత్ర పై ఎన్టీఆర్ అభిమానులు భారీగానే అంచనాలు పెట్టుకుంటున్నారు.

# మమ్మల్ని ఎంతో టార్చర్ చేశారు : అమలాపాల్



మాలీవుడ్ ముద్దుగుమ్మ అమలాపాల్ తమిళంలో జోరు కొనసాగిస్తుంది. ప్రస్తుతం వీఐపీ సీక్వెల్ గా తెరకెక్కుతున్న వీఐపీ 2 చిత్రంలో కథానాయికగా నటిస్తుంది. ఈ మూవీ త్వరలో విడుదల కానున్న నేపథ్యంలో మూవీ యూనిట్ ప్రమోషన్స్ స్టార్ట్ చేసింది.

హీరో ధనుష్ తనకు చాలా మంచి స్నేహితుడని, అతనితో తనకు సంబంధం ఉందంటూ తప్పుడు ప్రచారం చేశారని నటి అమలాపాల్ ఆవేదన వ్యక్తం చేసింది. లేనిపోని వదంతులతో తనను, ధనుష్ ను టార్చర్ చేశారని తెలిపింది. ధనుష్ తో నటిస్తే తనకు మంచి అనుభవం వస్తుందని, ఆయన చాలా హార్డ్ వర్కర్ అని చెప్పింది. నటనలో ధనుష్ తో తనకు మంచి పోటీ ఉంటుందని తెలిపింది. నిజంలేని ప్రచారానికి నిలకడ ఉండదు. ఎంత వేగంగా వచ్చాయే అంతగా గాలిలో కలిసి పోతాయి. నిజం చెప్పాలంటే గాయనీ సుచిత్ర నాకు మంచి స్నేహితురాలు. తను నేను కలిసి యోగా చేశాం. సుచిత్ర భర్త కార్తీక్‌కుమార్‌తో కలిసి నేను దైవతిరుమగళ్ చిత్రంలో నటించాను.అలాంటి అనూహ్యంగా నాపై వదంతులు ప్రచారం అయ్యాయి. ఆరా తీస్తే సుచీ లీక్స్ విషయంలో సుచిత్రకు సంబంధం లేదని తెలిసింది. ఎవరో ఆమె పేరును మిస్ యూజ్ చేశారు. ఈ విషయంలో నన్ను,నటుడు ధనుష్‌ను చాలా టార్చర్‌కు గురి చేశారు. మా గురించి ఏదో వీడియో వస్తుందని అన్నారు. అది ఇంకా ప్రసారం కాలేదని చాలా బాధగా ఉంది. అంటూ చెప్పింది.

# నిర్మాతగా తొలి అడుగు..



టనకు మాత్రమే పరిమితం కావడానికి ఇష్టపడటం లేదు నవతరం కథానాయికలు. తమ అభిరుచులకు అనుగుణంగా భిన్న రంగాల్లో ప్రతిభను నిరూపించుకోవాలని తాపత్రయపడుతున్నారు. తమన్నా, రకుల్‌ప్రీత్‌సింగ్‌తో పాటు పలువురు తారలు సొంతంగా వ్యాపార సంస్థలను స్థాపించి విజయాల బాట పట్టారు. తాజాగా ఈ జాబితాలో సమంత చేరింది. చిత్ర నిర్మాణ రంగంలో అడుగుపెట్టనుంది. ప్రాణ స్నేహితులు వంశీ, శ్రీరామ్‌లతో కలిసి ఎస్.వి.ఎస్ పార్ట్‌నర్స్ ఎల్.ఎల్.పి పేరుతో ఓ సంస్థను స్థాపించినట్లు ట్విట్టర్ ద్వారా అభిమానులతో పంచుకున్నది. స్వంత సంస్థను ప్రారంభించడం కొత్త అనుభూతిని కలిగిస్తున్నదని, తాను కన్న కలలన్నింటిని దీని ద్వారా నెరవేర్చుకునే ప్రయత్నం చేస్తానని తెలిపింది. త్వరలో ఈ సంస్థకు సంబంధించిన మరిన్ని ఆసక్తికర అంశాల్ని మీతో పంచుకుంటానని చెప్పింది. ప్రస్తుతం సమంత తెలుగులో రంగస్థలం, రాజుగారి గది-2, మహానటితో పాటు తమిళంలో నాలుగు చిత్రాల్లో నటిస్తున్నది.

# రానాతో పాటు నితిన్.. సురేష్‌బాబు ఆందోళన!






ఈ వారాంతంలో మొత్తం మూడు సినిమాలు పోటీలో ఉన్నాయి. మూడూ కూడా ఒక మోస్తరు బడ్జెట్ సినిమాలే. అందులో ఒకటి నితిన్ లై, రెండోది బెల్లంకొండ సాయి శ్రీనివాస్ సినిమా జయ జానకీ నాయక మూడోది దగ్గుబాటి రానా నేనే రాజు.. నేనే మంత్రి. ఈ మూడు సినిమాలపై దాదాపు ఒకే స్థాయి అంచనాలున్నాయి. బాహుబలి-2 తర్వాత రానా చేస్తున్న సినిమాగా నేనే రాజు నేనే మంత్రి ఆకట్టుకుంటోంది. ఇక వరస విజయాల మీదున్న నితిన్ లై తో ఆకట్టుకుంటున్నాడు. జయ జానకీ నాయక సినిమాకు దర్శకుడు బోయపాటి పెద్ద ప్లస్ పాయింట్. మరి ఈ మూడు సినిమాలూ ఒకే రోజున విడుదల అవుతుండటంతో.. దేన్ని ఎంచుకుని చూడాలనేది సినీ ప్రేక్షకులను ఇబ్బంది పెట్టే అంశమే. వారు మాత్రమే కాదు.. ఇప్పుడు ఈ సినిమా నిర్మాతలు కూడా అలాంటి ఇబ్బందినే ఎదుర్కొంటున్నారు. స్వయంగా.. దగ్గుబాటి సురేష్ బాబు ఈ విషయాన్ని వెల్లడించాడు. ఒకే రోజున ఇలాంటి మూడు సినిమాలు విడుదల కావడం మంచిది కాదు.. అని అంటున్నారు సురేష్ బాబు. లై, జయజానకీ నాయక, తన తనయుడు హీరోగా, తన నిర్మాణంలో వస్తున్న నేనే రాజు నేనే మంత్రి సినిమాలు ఒకే రోజు విడుదల కావడం పట్ల సురేష్ ఆందోళన వ్యక్తం చేశారు.

ఇలా ఒక మోస్తరు సినిమాలు ఒకే రోజున విడుదలై పోటీ పడటం ఆహ్వానించదగిన అంశంకాదని ఈ సీనియర్ ప్రొడ్యూసర్ అన్నారు. థియేటర్ల విషయంలో కూడా ఇబ్బందులు నెలకొన్ని ఉన్నాయని, కానీ మూడు సినిమాల్లో ఎవ్వరూ వెనక్కు తగ్గే పరిస్థితి లేదని సురేష్ బాబు స్పష్టం చేయడం విశేషం. మరి ఈ త్రిముఖ పోరులో.. ఎవరి వల్ల ఎవరు నష్టపోతారో!

# ఆమిర్ ఖాన్ దంపతులకు స్వైన్‌ఫ్లూ



బాలీవుడ్ నటుడు ఆమిర్ ఖాన్ స్వైన్‌ఫ్లూ బారిన పడ్డారు. ఆయన భార్య కిరణ్‌రావుకు ఈ వ్యాధి సోకడంతో ఇద్దరూ ముంబైలోని తమ ఇంటిలో చికిత్స పొందుతున్నారు. స్వచ్ఛంద సంస్థ, పానీ ఫౌండేషన్ అధ్వర్యంలో పుణెలో జరుగుతున్న సత్యమేవ జయతే వాటర్ కప్ కార్యక్రమంలో ముంబై నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్న ఆమిర్.. ఈ విషయాన్ని వెల్లడించారు. ఆయన ఈ కార్యక్రమంలో స్వయంగా పాల్గొనాల్సి ఉన్నా.. స్వైన్‌ఫ్లూ సోకడంతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. ఇటీవలే వైద్య పరీక్షలు చేయించుకున్నానని, తనకు హెచ్1ఎన్1 స్వైన్‌ఫ్లూ ఉందని తేలిందని చెప్పారు. అందుకనే బయటికి రావడంలేదని, ఎవరినీ కలవడం లేదని వెల్లడించారు. తన ఇన్ఫెక్షన్ ఇప్పుడు కిరణ్‌రావుకు కూడా సోకిందన్నారు. ఆమె కూడా స్వైన్‌ఫ్లూతో బాధపడుతున్నారని చెప్పారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో కిరణ్‌రావు కూడా పాల్గొన్నారు. పానీ ఫౌండేషన్‌కు ఆమె సహ వ్యవస్థాపకురాలు.

ఆమిర్‌కి స్వైన్‌ఫ్లూ సోకిన విషయాన్ని సీనియర్ జర్నలిస్టు అనుపమా చోప్రా ముందే వెల్లడించారు. అనారోగ్యం కారణంగా సత్యమేవ జయతే వాటర్ కప్ కార్యక్రమానికి వీరిద్దరూ హాజరుకావడంలేదని ట్విట్టర్ ద్వారా ప్రకటించారు. అందుకని షారుఖ్ ఖాన్‌ను ఈ కార్యక్రమానికి రావాలని ఆమిర్ కోరినట్లు పేర్కొన్నారు. ఆమిర్ విజ్ఞప్తి మేరకు షారుఖ్ వాటర్ కప్ కార్యక్రమానికి హాజరయ్యారు.

# నా అజాగ్రత్తవల్లే.. అందరికీ సారీ..!



దేనికైనా రెడీ, ఈడోరకం ఆడోరకం తరువాత మూడోసారి విష్ణు నాగేశ్వరరెడ్డి దర్శకత్వంలో 'ఆచార అమెరికా యాత్ర' సినిమాలో నటిస్తున్నారు. ఇటీవల రెండో షెడ్యూల్ పూర్తిచేసి.. మూడో షెడ్యూల్ కోసం మలేషియా వెళ్లారు చిత్ర యూనిట్.అయితే ఓ సీన్‌లో విష్ణు బైక్ పై వెళుతుండగా ప్రమాదవశాత్తూ బైక్ స్కిడ్ అయి కిందపడటంతో గాయాలయ్యాయి. అయితే విష్ణు కు పెద్ద ప్రమాదం ఏం లేదని త్వరలోనే ఆయన కోలుకుంటాడని డాక్టర్స్ చెప్పారు. నెమ్మదిగా కోలుకుంటున్న మంచు విష్ణు తన గురించి ఆందోళన పడవద్దంతూ ట్వీట్ చేసాడు.

ఆచారి అమెరికా యాత్ర' సినిమా షూటింగ్ సందర్భంగా బైక్ పై నుంచి పడి గాయాలపాలైన మంచు విషు?, ప్రస్తుతం తాను కోలుకున్నానని ట్విట్టర్ లో పేర్కొన్నాడు. ఎంతో మంది తాను ప్రమాదానికి లోనైన తరువాత తనకు ఫోన్లు చేశారని, తాను తీసుకోని ఓ చిన్న జాగ్రత్త కారణంగా తమ తల్లిదండ్రులకు, పిన్నికి, అక్కకు, తమ్ముడికి, అభిమానులకు బాధ కలిగించానని అన్నాడు. వారందరికీ సారీ చెప్పాల్సి వుందని చెప్పాడు. తన స్నేహితులు, శ్రేయోభిలాషులను కూడా క్షమాపణ కోరుతున్నానని, ఆ రోజు అసలేం జరిగిందన్న విషయమై తమ వద్ద ఉన్న వీడియో ఫుటేజ్ ని రెండు రోజుల్లో విడుదల చేస్తానని అన్నాడు.

# అర్జున్‌రెడ్డి తమాషా



అర్జున్ పేరుకు నాకు ఏదో సంబంధం ఉంది. నా కొడుకు పేరు అర్జున్. నా తదుపరి సినిమా పేరు కృష్ణార్జునయుద్ధం. అలా అర్జున్‌రెడ్డి టైటిల్ నా మనసుకు దగ్గరైంది అని అన్నారు నాని. విజయ్‌దేవరకొండ, షాలిని జంటగా నటించిన చిత్రం అర్జున్‌రెడ్డి. సందీప్‌రెడ్డి వంగా దర్శకత్వం వహించారు. ప్రణయ్‌రెడ్డి వంగా నిర్మాత. ఇటీవల హైదరాబాద్‌లో ఈ సినిమా ప్రచార చిత్రాన్ని హీరో నాని విడుదల చేశారు. ఈ సందర్భంగా నాని మాట్లాడుతూ పెళ్లిచూపులు తరహాలో ఈ సినిమా బాగా ఆడాలి. విజయ్‌దేవరకొండకు మంచి విజయాన్ని తెచ్చిపెట్టాలి అని తెలిపారు. దర్శకుడు మాట్లాడుతూ భావోద్వేగ ప్రధానంగా సాగే చిత్రమిది. సహజత్వానికి ప్రాధాన్యముంటుంది. ఆలస్యమైనా ఎక్కడా రాజీపడకుండా సినిమా చేశాం. ఈ నెల 25న చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నాం అని తెలిపారు. నాని చేతుల మీదుగా ట్రైలర్‌ను విడుదల చేయడం ఆనందంగా ఉందని, నటుడిగా తనను కొత్త పంథాలో ఆవిష్కరించే చిత్రమిదని విజయ్ దేవరకొండ అన్నారు.

# ఐక్యతతోనే సమస్యల పరిష్కారం

## మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దేవయ్య



శామీర్‌పేట: ఐక్యతతోనే సమస్యలు పరిష్కారం అవుతాయని మున్నూరు కాపు సంఘం రాష్ట్ర కమిటీ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ కొండ దేవయ్య పిలుపునిచ్చారు. శామీర్‌పేట మండలం అలియాబాద్‌లో నిర్వహించిన మున్నూరు కాపు సంఘం జిల్లా నూతన కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాలో నూతన కమిటీలు వేస్తున్నట్లు చెప్పారు. ప్రతి కమిటీలో 9 మంది సభ్యులు ఉంటారన్నారు. కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేసి ప్రభుత్వం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు.

కార్యక్రమంలో గడ్డిఅన్నారం వ్యవసాయ కమిటీ ఛైర్మన్ పుట్టం పురుషోత్తంరావు, మేడ్చల్ జిల్లా మున్నూరు కాపు సంఘం కన్వీనర్ మామిండ్ల శ్రీనివాస్, నాయకులు దూలపల్లి హన్మంత్‌రావు, మూసాపేట శైలేష్‌కుమార్, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

సంఘం మేడ్చల్ జిల్లా నూతన అధ్యక్షుడిగా మామిండ్ల శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు దేవయ్య ప్రకటించారు. గౌరవ అధ్యక్షుడుగా దూలపల్లి హన్మంత్‌రావు, ప్రధాన కార్యదర్శులుగా శైలేష్‌కుమార్(మూసాపేట), ఉపాధ్యక్షులుగా పుప్పల వెంకటేశ్ (ఉప్పల్), నిరంజన్(మల్కాజ్‌గిరి), మరో 30 మంది సభ్యులుగా ఎన్నికయ్యారు.

# ముంబయిలో రోడ్డెక్కని బెస్ట్ బస్సులు



ముంబయి: తమ డిమాండ్ల పరిష్కారం కోరుతూ ముంబయి మహానగరంలో బృహన్ ముంబయి ఎలక్ట్రిక్ సప్లై, ట్రాన్స్‌పోర్ట్ (బెస్ట్) కార్మికుల సంఘం ఆదివారం అర్ధరాత్రి నుంచి సమ్మెకు దిగింది. దీంతో మహానగరంలో 3,700 బస్సులు రోడ్డెక్కలేదు. కార్మికుల సమ్మెతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. నేడు రక్షాబంధన్ పర్వదినం కావడంతో ఈ కష్టాలు మరింత పెరిగాయి. ప్రతి రోజు బెస్ట్ బస్సులు దాదాపు 29 లక్షల ప్రయాణికులను గమ్యస్థానాలకు చేరుస్తాయి.

బెస్ట్ కార్మిక సంఘాలు గత కొన్ని రోజులుగా తమ డిమాండ్లను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తున్నాయి. ముంబయి నగరపాలక సంస్థ అధికారులకు, బెస్ట్ కార్మిక సంఘాల నేతలకు మధ్య పలుమార్లు చర్చలు జరిగాయి. గత మూడు నెలలుగా జీతాలు సరిగ్గా చెల్లించడం లేదని, తమ ఇతర డిమాండ్లను పరిష్కరించడం లేదని కార్మికులు సమ్మెకు పిలుపునిచ్చారు. తమ డిమాండ్ల పరిష్కారంపై బీఎంసీ నుంచి రాతపూర్వక హామీ లభించలేదని కార్మిక సంఘాల నేతలు తెలిపారు. 36 వేల మంది కార్మికులు సమ్మెలో పాల్గొంటున్నారు.

# క్రికెటర్ శ్రీశాంత్‌కు భారీ ఊరట



కొచ్చి: తనపై భారత క్రికెట్ కంట్రోల్ బోర్డు(బీసీసీఐ) విధించిన జీవితకాల నిషేధాన్ని ఎత్తివేయాలంటూ అవిశ్రాంతంగా పోరాడుతున్న క్రికెటర్ శ్రీశాంత్ కు ఎట్టకేలకు భారీ ఊరట లభించింది. శ్రీశాంత్ పై బీసీసీఐ విధించిన జీవితకాల నిషేధాన్ని ఎత్తివేస్తూ సోమవారం కేరళ హైకోర్టు తీర్పునిచ్చింది. ఈ మేరకు శ్రీశాంత్ దాఖలు చేసుకున్న పిటిషన్ పై తుది తీర్పును హైకోర్టు వెలువరించింది. దానిలో భాగంగా బీసీసీఐ క్రమశిక్షణా కమిటీకి ఆదేశాలు జారీ చేసింది.

2013లో జరిగిన ఐపీఎల్6 సీజన్‌లో శ్రీశాంత్ స్పాట్ ఫిక్సింగ్ ఆరోపణలతో అరెస్ట్ అయ్యాడు. అయితే 2015 జూలైలో అతడిపై ఉన్న అభియోగాలను కొట్టివేస్తూ పటియాలా హౌస్ కోర్టు నిర్దోషిగా విడుదల చేసింది. ఆ తర్వాత స్థానిక టోర్నీల్లో ఆడేందుకు శ్రీశాంత్ ప్రయత్నించినా బీసీసీఐ మాత్రం తాము విధించిన నిషేధాన్ని అలాగే కొనసాగిస్తూ వస్తోంది. దీనిలో భాగంగా ఇటీవల కేరళ హైకోర్టును శ్రీశాంత్ ఆశ్రయించాడు. ఆ క్రమంలోనే మే నెలలో బీసీసీఐకి కేరళ హైకోర్టు నోటీసులు కూడా జారీ చేసింది. అయితే బీసీసీఐ విధించిన జీవితకాల నిషేధాన్ని కోర్టు ఎత్తివేస్తున్నట్లు తాజా తీర్పు ద్వారా ప్రకటించింది.

### గతంలో కోర్టు చెప్పినా..

తనకు ఢిల్లీ పోలీసులు క్లీన్ చిట్ ఇచ్చారని, దాంతో తనపై ఉన్న జీవితకాల నిషేధం తొలగించాలని శ్రీశాంత్ కేరళ హైకోర్టును కోరాడు. తనపై కావాలనే నిషేధాన్ని కొనసాగిస్తున్నారని కోర్టుకు విన్నవించాడు. దానిపై స్పందించిన కోర్టు.. శ్రీశాంత్ పై ఉన్న నిషేధాన్ని తొలగించాలంటూ బీసీసీఐకి నోటీసులు పంపింది. అయితే బీసీసీఐ మాత్రం తన వైఖరిని మార్చుకోకుండా అతనిపై నిషేధాన్ని కొనసాగించింది. అతనిపై తాము తీసుకున్న నిర్ణయంలో ఎటువంటి మార్పు ఉండదని బీసీసీఐ పెద్దలు తేల్చిచెప్పారు.

ఆ క్రమంలోనే శ్రీశాంత్ పై నిషేధాన్ని ఎందుకు ఎత్తివేయారో చెప్పాలంటూ బీసీసీఐకి కోర్టు మరోసారి నోటీసులు పంపింది. ఆపై ఈ కేసును పలుమార్లు విచారించిన కోర్టు.. శ్రీశాంత్ పై నిషేధాన్ని ఎత్తివేస్తూ తుది ఆదేశాలు జారీ చేసింది.

# ఆయన పక్కన కోహ్లీ పిల్లోడిలా ఉన్నాడు



కొలంబో: మూడు టెస్టులు, ఐదు వన్డేలు, ఏకైక టీ20 కోసం కోహ్లీ సేన ప్రస్తుతం శ్రీలంకలో పర్యటిస్తున్న సంగతి తెలిసిందే. ఇరు జట్ల మధ్య రెండో టెస్టు ఆదివారం ముగిసింది. ఇన్నింగ్స్ 53 పరుగుల తేడాతో విజయం సాధించి 2-0తో తిరుగులేని ఆధిక్యం సంపాదించింది. మ్యాచ్ అనంతరం మీడియా సమావేశంలో పాల్గొన్న కోహ్లీ ఆ తర్వాత జట్టు సభ్యులతో కలిసి సంబరాలు చేసుకున్నాడు.

ఆదివారం సాయంత్రం కోహ్లీ ఓ ప్రత్యేక అతిథిని కలిశాడు. ప్రముఖ రెజ్లర్‌తో సమావేశమయ్యారు. ఇందుకు సంబంధించిన ఫొటోలను కోహ్లీ సోషల్‌మీడియా ద్వారా అభిమానులతో పంచుకున్నాడు. ఇంతకీ అతనెవరంటే భారత ప్రొఫెషనల్ రెజ్లర్ దలీప్ సింగ్ రానా అలియాస్ ద గ్రేట్ ఖలీ. ద గ్రేట్ ఖలీని కలవడం ఎంతో ఆనందంగా ఉంది అని కోహ్లీ పేర్కొన్నాడు. ఖలీ పక్కన కూర్చున్న, నిల్చున్న ఫొటోలను కోహ్లీ ట్విటర్‌లో ఉంచాడు. ఆ ఫొటోలను చూసిన అభిమానులు ఆశ్చర్యపోయారు. 7.1 అడుగుల ఎత్తు ఉన్న ఖలీ పక్కన కోహ్లీ చిన్నోడిలా కనిపిస్తున్నాడు. ఈ ఇరువురి ఫొటోలను చూసిన అభిమానులు నెట్టింట్లో సరదా కామెంట్లు పెట్టారు. ఖలీ పక్కన కోహ్లీ పిల్లోడిలా ఉన్నాడు, కోహ్లీ నువ్వు చాలా చిన్నగా ఉన్నావు, ఇలా ఎత్తుగా ఉన్న ఫాస్ట్‌బౌలర్ నీకు అవసరం అని ఎవరికి నచ్చినట్లు వారు ట్వీట్లు పెట్టారు.

# దాగుడు మూతలు వద్దు.. ఏదో ఒకటి చెప్పాలి



కరీంనగర్ : జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులు భేషజాలకు వెళ్లకుండా ముఖ్యమంత్రితో మాట్లాడి కరీంనగర్‌కు మెడికల్ కళాశాల మంజూరు చేయించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు కటకం మృత్యుంజయం డిమాండ్ చేశారు. కరీంనగర్ మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ నివాసంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. కుంటి సాకులు, దాగుడు మూతలు వద్దని, ప్రజలకు మెడికల్ కళాశాల తెస్తామని లేదంటే మా వల్ల కాదని రెండింటిలో ఏదో ఒకటి చెప్పాలన్నారు. పొన్నం ప్రభాకర్‌కు పేరు వస్తుందనే అహంభావానికి వెళ్లకుండా, చరిత్రహీనులుగా కాకుండా వ్యవహరించాలని సూచించారు. తెరాస తప్ప అన్ని రాజకీయ పార్టీలు, సామాజిక సంఘాలు సంఘీభావం ప్రకటించాయని, ప్రజల కోసం కోరుతున్న సీఎం హామీపై కాంగ్రెస్ పోరాటం చేస్తోందన్నారు. కిరణ్‌కుమార్‌రెడ్డి, వైఎస్ హయాంలో కాదని, సీఎం కేసీఆర్ కరీంనగర్‌కు వచ్చి ఇచ్చిన హామీ అనే విషయాన్ని తెరాస నేతలు తెలుసుకోవాలన్నారు. రాష్ట్రానికి తొలి దిక్కుమాలిన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని, ప్రజలకు ఇచ్చిన హామీలు కూడా నెరవేర్చడం లేదని మండిపడ్డారు. రాష్ట్ర, జాతీయస్థాయి అధిష్ఠానం నిర్ణయం తీసుకొని కార్యాచరణ సమీక్ష ప్రకటిస్తామన్నారు. అప్పటివరకు మండలాల్లో కార్యక్రమాలు నిర్వహించకూడదన్నారు. పార్టీ జిల్లా ఇన్‌ఛార్జి జి.గంగాధర్ మాట్లాడుతూ ఎంపీ బాల్కసుమన్ చిల్లర రాజకీయాలు అంటున్నారని, మీరు ఎన్ని చిల్లర వేషాలు వేస్తే అధికారంలోకి వచ్చారో గుర్తు తెచ్చుకోవాలన్నారు. సీఎంను ఒప్పించే సత్తా లేని మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు ఉన్నారని విమర్శించారు.

# పాకాలలో పర్యాటకుల సందడి



ఖానాపురం: వరంగల్ రూరల్ జిల్లాలోని ప్రముఖ పర్యాటక కేంద్రమైన పాకాలలో సెలవు కావడంతో పర్యాటకుల రద్దీ నెలకొంది. పర్యాటక శాఖ ఆధ్వర్యంలో ఆరునెలల క్రితం ఏసీ గదులను ప్రారంభించడంతో పాటు పర్యాటకుల సౌకర్యార్థం పలు సదుపాయాలు కల్పిస్తున్న అధికారులు తుంగ బంధం తూము సమీపంలో మరో నీటికుంటను నిర్మించారు. పర్యాటకులు సేద తీరేందుకు కట్టపై కుర్చీలు, బల్లలతో పాటు పూలకుండీలు ఏర్పాటు చేశారు. తాజాగా పాకాల కట్టపైకి గత కొన్ని నెలలుగా వాహనాలతో పర్యాటకులను అనుమతించడం లేదు. ఎట్టకేలకు అటవీ శాఖాధికారులు ఏర్పాటు చేసిన బ్యాటరీ ఆటోలో, సైకిళ్లపై హుషారుగా పిల్లలు, పెద్దలు కట్టపైకి వెళుతూ ఆనందంగా సహజ సిద్ధ అందాలను తిలకిస్తున్నారు. పాకాలకు వచ్చిన పర్యాటకులు చల్లని వాతావరణంలో పాకాల అందాలను తిలకించి ఉద్యానవనంలో సందడి చేస్తూ బోటుషికారుతో విహరిస్తున్నారు. స్నేహితుల దినోత్సవం కావడంతో పలు కళాశాలలనుంచి విద్యార్థులు పాకాలలో సందడి చేశారు. రైతులు కట్ట మైసమ్మకు మొక్కులు చెల్లించుకుంటున్నారు.

# కేంద్ర ప్రభుత్వం సంచలన నిర్ణయం...

న్యూఢిల్లీ : పట్టణాల్లో ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో కేంద్రప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకోనుంది.

నగరాలు, పట్టణాల్లో నివాసముంటున్న వారికి కారు, ఫ్రిజ్, ఏసీ ఉన్నాయా ? అయితే సంక్షేమ పథకాలు పొందేందుకు మీరు అర్హులు కాదంటూ కేంద్రం నియమించిన దేబ్రాయ్ కమిటీ బాంబులాంటి వార్త పేల్చింది. నాలుగు గదుల ఇల్లున్నా, కారు లేదా ఎయిర్ కండీషనర్, రిఫ్రిజిరేటర్, వాషింగ్ మెషీన్, ద్విచక్రవాహనం ఉంటే మీకు సర్కారు సంక్షేమ పథకాల ఫలాలు పొందటానికి అర్హులు కాదంటూ బిబేక్ దేబ్రాయ్ కమిటీ సిఫార్సు చేసింది.

తాజాగా జరపనున్న సాంఘిక ఆర్థిక సర్వేలో పట్టణ వాసులకు పైన పేర్కొన్న వస్తువులు ఇంట్లో ఉంటే సంక్షేమ పథకాలు అందవని కమిటీ స్పష్టం చేసింది. ఇల్లు లేని వారు, పాలిథీన్ కవర్ల గుడిసెల్లో నివాసముండేవారు, ఎలాంటి ఆదాయం లేని, మగవారు లేని ఇళ్ల వారికి, పిల్లలు సంక్షేమ పథకాలు పొందవచ్చని కమిటీ చెప్పింది.

మొత్తంమీద పట్టణాల్లో నివాసముంటున్న వారిలో 59 శాతం మంది సంక్షేమ పథకాలు పొందడానికి అర్హులని స్పష్టం చేసింది.

# టీమిండియాతో మ్యాచ్‌లను బహిష్కరిస్తేనే..



కరాచీ: తమతో ద్వైపాక్షిక క్రికెట్ సిరీస్ లు ఆడటానికి విముఖత వ్యక్తం చేస్తున్న భారత జట్టుతో పూర్తిస్థాయి సంబంధాలను తెంచుకోవటమే ఉత్తమమైన మార్గమని పాకిస్తాన్ మాజీ కెప్టెన్ జావెద్ మియాందాద్ అభిప్రాయపడ్డాడు. భారత్ తో అంతర్జాతీయ క్రికెట్ మండలి(ఐసీసీ) నిర్వహించే మ్యాచ్ లను సైతం బాయ్ కాట్ చేయాలని ఈ మేరకు పాక్ క్రికెట్ కు సూచించాడు. అసలు తమతో ద్వైపాక్షిక సిరీస్ లు జరపడానికి భారత్ ను ఒప్పించలేని ఐసీసీ.. వారు నిర్వహించే టోర్నీల్లో భారత్ తో పాకిస్తాన్ ను ఆడించడానిక ముందుకు రావడం ఎంతవరకూ సమంజసమని ప్రశ్నించాడు. భారత్ తో మ్యాచ్ లను ఆడకుండా దూరంగా ఉన్నప్పుడే ఐసీసీకి తగిన బుద్ధి చెప్పినట్లు అవుతుందన్నాడు.

'మనం ఎప్పుడైతై భారత్ తో జరిగే ఐసీసీ టోర్నీలకు దూరంగా ఉంటామో.. అప్పుడు ఆ టోర్నీ ఆదరణ కూడా తగ్గుతుంది. దాంతో ఐసీసీని ఆర్థికంగా ఇబ్బందులకు గురి చేయొచ్చు. అలా చేసిన క్రమంలో మనకు తగిన గౌరవం ఉండటమే కాదు.. మన మాటను కూడా ఐసీసీ వినడానికి ముందుకొస్తుంది. అంతేకానీ ఐసీసీపై స్ట్రైక్ చేయకుండా ఉంటే మాత్రం మనం ఏమీ సాధించలేము. ఐసీసీలో మన మాట వినేవారే లేరు. అక్కడ అంతా బీసీసీఐదే హవా. ఐసీసీలో బీసీసీఐ చాలా బలంగా ఉంది. బీసీసీఐ రూ.100 కోట్ల నష్టపరిహారం చెల్లించాలని కోరుతూ ఐసీసీని ఆశ్రయించడం వల్ల ఎటువంటి ఉపయోగం ఉండదు. ఇక్కడ మన సమయంతో పాటు, డబ్బు కూడా వృథా ప్రయాసగానే మిగిలిపోతుంది. టీమిండియాతో మొత్తం మ్యాచ్ లను బహిష్కరించే ఐసీసీపై తిరుగుబాటు చేయండి. ఇప్పటికే చాలా నష్టపోయిన మనకు పోగొట్టుకోవడానికి ఏమీ లేదు.భారత్ తో ఐసీసీ మ్యాచ్ లను బాయ్ కాట్ ఒక్కటే సరైన మార్గం'అని మియాందాద్ పేర్కొన్నాడు.

# రజనీతో భాజపా నేత భేటీ



చెన్నై: తమిళ్ సూపర్‌స్టార్ రజనీకాంత్‌ను భాజపా యువ మోర్చా జాతీయ అధ్యక్షురాలు పూనమ్ మహాజన్ కలిశారు. ఆమె రజనీ ఇంటికి వెళ్లి ఆయనతో కాసేపు మాట్లాడారు. అయితే ఈ సమావేశంలో ఎలాంటి రాజకీయ అంశాలు చర్చకురాలేదని భాజపా నేతలు చెబుతున్నారు. రజనీ రాజకీయాల్లోకి వచ్చే అవకాశాలు ఉన్నాయని గతంలో వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. కానీ దీనిపై ఆయన ఎటూ తేల్చలేదు. రాజకీయాల్లోకి వచ్చే విషయం గురించి ఆలోచిస్తున్నామని, ఓ నిర్ణయానికి వచ్చిన తర్వాత ప్రకటిస్తామని చెప్పారు. ఈ నేపథ్యంలో ఈ భేటీ జరగడం ప్రాధాన్యత సంతరించుకుంది.






Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published from ANH Apartments, Block-A, Flat No. 508, Bazar Ghat, Red Hills, Hyderabad-500 004. and printed at **VIJAYABHANU PRESS**, D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003. R.N.I. No. 37754/81. Postal Regd. No. H-HD-1017/2006-08, Phone : 040 23370933, Fax : 040 66770933, Cell: 9701529570 ☆ e-mail: vijayabhanudaily@gmail.com